గుడిసెలు తొలగించడం దారుణం: వ్యకాస

నవతెలంగాణ మెదక్ రూరల్

గుడిసెలు తొలగించడం దారుణమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం అన్నారు. పేదలు వేసుకున్న గుడిసెలను తొలగిస్తారా? వారికి అండగా నిలవాల్సింది పోయి జెసిపితో తొక్కిస్తారా? ఇదేమి న్యాయమని ప్రశ్నించారు. హమాలీకాలనీలో పేదలు గుడిసెలు వేసుకున్న ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ 1992లో అసైన్మెంట్ కమిటీ ద్వారా సర్వేనెంబర్ 248/ 1 లో గల 5 ఎకరాలను హమాలీ కార్మికులకు కేటాయించిందన్నారు. నాటి ఎమ్మార్వో హమాలీ కార్మికులకు 44 మందికి ఇండ్లు నిర్మించి హౌసింగ్ బోర్డ్ ద్వారా ఇచ్చారని



గుర్తు చేశారు. ఇప్పటివరకు హౌసింగ్ బోర్డ్ అప్పులను తీర్చారు రెండకాల భూమిలో టౌన్ ప్లానింగ్ తో 60 మందికి 2006లో హమాలీ కార్మికులకు పట్టాలు పంపిణీ చేశారని తెలిపారు. కార్మికులు కబ్జాలకు రాకపోవడంతో ప్రభుత్వ అధికారులు ఖాళీ స్థలంపై కన్నేసి ప్రభుత్వ కార్యాలయం నిర్మించాలని నిర్ణయించిందన్నారు. డిస్మెంటల్ చేయడానికి వచ్చిన అధికారులను హమాలీ కార్మికులు అడ్డుకొని తిరిగి పంపించారన్నారు. ఇప్పటికైనా పట్టాలున్న హమాలీ కార్మికులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం మూడు లక్షలు మంజూరు చేయాలని, పట్టాలు లేని వారికి జీవో నెంబర్ 58 ప్రకారం పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మ గాడు గీత నాగమణి రామమ్మ సక్కుబాయి సత్తయ్య మోహిన్ భాయ్ భాషా భాయ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం 29 మార్చి 2023

పాఠశాల తాళాలను పగలగొట్టిన దుండగులు



నవతెలంగాణ- కొల్చారం

మండల కేంద్రమైన కొల్చారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గుర్తు తెలియని దుండగులు తాళాలు పగలగొట్టి చోరీకి ఎత్నించిన సంఘటన మంగళవారం ఆలస్యంగా చోటుచేసుకుంది. ఈ విషయమై పాఠశాల చైర్మన్ నాగరాజు స్థానిక కొల్చారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో రోజు మాదిరిగా టీచర్లు పాఠశాలకు వెళ్లిన క్రమంలో... పాఠశాల తాళం పగలగొట్టి డోర్లు ఓపెన్ చేసి ఉన్నాయని తెలిపారు. ఇటీవల ప్రభుత్వం మన ఊరు- మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు సరఫరా చేసిన విలువైన సామగ్రి పాఠశాలలో ఉన్నట్లు తెలిపారు. పాఠశాలలో కొందరు గుర్తు తెలియని దుండగులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కొల్చారం పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు.

ప్రమాదవశత్తు బావిలో పడిన జింక



నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

ప్రమాదవశాత్తు బావిలో పడిన జింకను గ్రామస్తుల సహకారంతో కాపాడిన ఘటన సిద్ధిపేట రూరల్ మండల పరిధి లోని మాచాపూర్ గ్రామంలో జరిగింది. మంగళవారం గ్రామానికి చెందిన దుంపటి బాలయ్య బావిలో జింక పడిందని రైతులు సర్పంచ్ పంజ భాగ్యలక్ష్మి బాలయ్యకు సమాచారం అందించారు. వెంటనే బావి దగ్గరికి వెళ్లి చూసి దుబ్బాక ఫారెస్ట్ ఆఫీసర్ రామకృష్ణ కి సమాచారం అందించారు. బావిలోని జింకని బయటకు తీయడం కష్టమని దుబ్బాక అగ్నిమాపక సిబ్బంది సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది నితిన్, రవికుమార్ గ్రామస్తులు సహకారంతో బావిలోకి దిగి జింకని క్షేమంగా బయటికి తీశారు. జింకను దుబ్బాక మండలం మల్లాయి పల్లి అడవిలో వదలడం జరుగుతుందని అధికారులు తెలిపారు. జింకను చూడడానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున రావడంతో గ్రామంలో సందడి నెలకొంది.

పౌర హక్కుల దినం నిర్వహించాలి



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని మేజర్ గ్రామ పంచాయతీ ఆకునూరు గ్రామంలో పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరుతూ గ్రామ బీజెఆర్ యూత్ కమిటీ నాయకులు మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూత్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మేజర్ గ్రామపంచాయతీ గా ఉన్న ఆకునూరులో దాదాపు 200 పైచిలుకు షెడ్యూల్ కులాలకు చెందినవారు నివసిస్తున్నారని, ఈ సామాజిక వర్గానికి చెందిన వారికి వారి హక్కుల కోసం అవగాహన కల్పించి, సమాజంలో జరిగే పలు అక్రమాలు, అణిచివేతలపైన చైతన్యం కల్పించాలని కోరారు. యూత్ కమిటీ సభ్యులు పుల్లని వేణు, తిమ్మాయపల్లి శశిధర్, భూమని శ్రవణ్, మీనుగు హరీష్ ఉన్నారు.

నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని పందిళ్ళ గ్రామంలోని నర్సరీని మంగళవారం ఎంపీడీవో కుమారస్వామి పరిశీలించారు. నర్సరీలో మొక్కల పెంపకం తీరు చాలా బాగుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోడేటి రమేష్, ఎంపీటీసీ జయలక్ష్మి, ఏపీ ఓ పద్మ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

జగదేవపూర్‌లో పశువుల సంతవేలం



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం పశువుల తైబజార్ వేలం పాటను స్థానిక సర్పంచ్ లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి హరిప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పశువుల సంతను రూ.34 లక్షల ఒక వెయ్యి రూపాయలకు నాగరాజు దక్కించుకున్నారు. తైబజార్ వేలం పాటను రేపటికి వాయిదా వేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లేశం కో అప్షన్ శ్రీనివాస్ సర్ వార్డు సభ్యులు కల్పన రాజు, కరుణాకర్,గణేష్,సత్యం కొండపోచమ్మ డైరెక్టర్ కనకయ్య , గ్రామ పంచాయతీ సిబ్బంది మాద్రెడ్డి,బాలయ్య, సాంబయ్య, రాజు,బాలరాజు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

జయరాజ్ కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-సంగారెడ్డి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్ కుమారుడు ప్రశాంత్ రోడ్డు ప్రమాదంలో ఆదివారం మృతి చెందిన విషయం విదితమే. కేవల్ కిషన్ భవన్‌లో మంగళవారం జయరాజ్ కుటుంబాన్ని నవతెలంగాణ దిన పత్రిక మెదక్ రీజయన్ సిబ్బంది పరామర్శించారు. ప్రశాంత్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లర్పించారు. ఉమ్మడి మెదక్ జిల్లా మేనేజర్ రేవంత్ కుమార్, డెస్క్ ఇంచార్జి హన్మకొండ జంగయ్య, స్టాఫ్ రిపోర్టర్ మేకల కృష్ణ, సబ్ ఎడిటర్ అనిల్ కుమార్, టౌన్ రిపోర్టర్ మద్దూరి బాలరాజ్, సిబ్బంది మానస, రజిత, నివాస్, భానుచందర్ ఉన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలో గలత గౌరవెల్లి గ్రామాన్ని హుస్నాబాద్ మండలంలో కలిపినందుకు ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు బీఆర్ఎస్ నాయకులు మంగళవారం కృతజ్ఞతలు తెలిపి, సన్మానం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ సూరంపల్లి పరశురాము, గ్రామ శాఖ అధ్యక్షులు బైరగోని శ్రీనివాస్, బీఆర్ ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు యాస శ్రీనివాస్, సీనియర్ నాయకులు పెద్ది సంపత్, సత్తయ్య,శంకర్, కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం సందర్శన

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలో 20 వార్డులో ఏర్పాటుచేసిన కంటి వైద్య శిబిరాన్ని మంగళవారం మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న సందర్శించారు. వార్డు ప్రజలు కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి వైద్య శిబిరంలో ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. సమస్యలుంటే దృష్టికి తీసుకురావాలని ,వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ వాల సుప్రజ నవీన్, వైద్య అధికారులు, ఆశా వర్కర్లు, ఆర్పీలు మరియు తదితరులు పాల్గొన్నారు.

మహనీయులకు.. గౌరవమిదేనా..!





- విగ్రహాలకు రాజకీయ, మతాల రంగులు
- తోరణాలు, ఫ్లెక్సీలు, కొటౌట్లు కట్టి అవమానం
- విగ్రహ కూడళ్లలో గ్రీనరీ.. శుభ్రత, లౌటింగ్ కరువు
- ఏప్రిల్‌లో దండలేసి చేతులు దులిపేసుకునే వైనం
- సామాజిక సంఘాల విన్నపాలుపట్టని అధికారులు

'మహనీయుల్ని గౌరవిద్దాం. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం. వారిచ్చిన స్ఫూర్తితో సమాజం కోసం పనిచేద్దాం. భావితరాలకు బాటలు వేద్దాం' అంటూ ప్రతి ఏటా మహనీయుల జయంతి, వర్ధంతుల సందర్భంగా ఉపన్యాసాలిస్తుంటారు. ఆ తర్వాత ఆ మహనీయుల విగ్రహాలకు రాజకీయ, మత, కుల రంగులు పూస్తారు. ఫ్లెక్సీలు, కౌటౌట్లు, తోరణాలు, పోస్టర్లు, బ్యానర్లు వేస్తున్నారు. విగ్రహాలు కనిపించకుండా రాజకీయ, మత, కుల ప్రచారాలకు సంబంధించినవి అడ్డుగా వేస్తున్నారు. మరోపక్క గ్రీనరీ ఉండట్లేదు. పారిశుధ్యలోపంతో దర్శనమిస్తున్నాయి.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సమాజ హితం కోసం పనిచేసిన మహనీయుల్లో గౌతమ బుద్ధుడు, జ్యోతిరావుపూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ముందు వరసలో ఉన్నారు. వీరితో పాటు బాబు జగ్జీవన్‌రామ్, సర్దార్ పాపన్న, సుభాష్ చంద్రబోష్, మహాత్మాగాంధీ వంటి వారి విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా, పట్టణ, గ్రామ స్థాయిలో ఎక్కువ మొత్తంలో అంబేద్కర్ విగ్రహాలు వెలిశాయి. సామాజిక సంఘాలు మహనీయుల విగ్రహాలను నెల్పుతున్నాయి. ప్రభుత్వ పరంగా కూడా కొన్ని చోట్ల విగ్రహాలు పెడుతున్నారు. రాష్ట్ర సచివాలయం సమీపంలో 125 అడుగుల విగ్రహాన్ని నెలకొల్పుతున్నారు. మహనీయుల విగ్రహాల సెంటర్లను ఒక పవిత్ర స్థలాలుగా చూడాల్సింది పోయి అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, మత సంఘాలతో పాటు వ్యాపార సంస్థలు తమ ప్రచారం కోసం ఫ్లెక్సీలు, తోరణాలు, కౌటౌట్లు, బ్యానర్లు, పోస్టర్లు వేస్తున్నారు. విగ్రహా సెంటర్లలో పారిశుద్ధ్యం, పచ్చదనం కనిపించట్లేదు.

ఉమ్మడి మెదక్ వ్యాప్తంగా ఇదే తీరు

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా మహనీయుల విగ్రహాలున్నాయి. పట్టణ కేంద్రాల్లో ప్రధాన కూడల్లో ఉన్నాయి. విగ్రహం చుట్టూ గిల్స్ ఏర్పాటు చేశారు. కొందరు వాటిని తమ ప్రచార కేంద్రాలుగా బావిస్తున్నారు. సంగారెడ్డి పట్టణంలో పాత బస్టాండ్ సమీపంలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం సెంటర్ తోరణాలు, ఫ్లెక్సీలు, కౌటౌట్లతో నిండి ఉంటుంది. మహనీయుని విగ్రహం చూపరులకు కనిపించకుండా అడ్డంగా ఇష్టం వచ్చిన రీతిన పెద్ద పెద్ద కౌటౌట్లు కడుతున్నారు. రాజకీయ పార్టీల తోరణాలు కడుతున్నారు. సభలు, సమావేశాలు, పండుగలు, జాతర్లకు సంబంధినవే కాకుండా వ్యాపార ప్రకటనలకు సంబంధించినవి కూడా కడుతున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన ఉన్న బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద కూడా భారీ కౌటౌట్లు అడ్డంగా పెడుతున్నారు. జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద గొడుగులు పెట్టి విగ్రహం కనిపించకుండా చేస్తున్నారు. పటాన్‌చెరు, ఆందోల్, జహీరాబాద్, నారాయణఖేడ్, సంగారెడ్డి నియోకజవర్గాల్లో ఉన్న మహనీయుల విగ్రహా సెంటర్లన్నీ కూడా ప్రచార సాధనాలుగా మారాయి. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విగ్రహాలు, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్, మెదక్, నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రాలతో పాటు మండల, మున్సిపల్ కేంద్రాల్లో కూడా పలువురు మహనీయుల విగ్రహాలున్నాయి. అన్ని చోట్ల కూడా ఫ్లెక్సీలు, కౌటౌట్లు, బ్యానర్లు, తోరణాలతో కప్పేస్తున్నారు.

ఏప్రిల్ రాగానే పూలదండలతో సరి

ఏప్రిల్ మాసం రాగానే మహనీయుల విగ్రహాలు గుర్తుకొస్తున్నాయి. అధికారులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు అడావుడి చేసి దండలేసి ఉపన్యాసాలిస్తున్నారు. ఆ సందర్భంగానే కాస్త విగ్రహాలను కడగడం, రంగులేయడం, చుట్టూర శుభ్రం చేస్తున్నారు. ఆ తర్వాత వాటి గురించి పట్టించుకోవడంలేదు. ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్‌రామ్, ఏప్రిల్ 11న బాపు జ్యోతిరావుపూలె, 14న డాక్టర్‌బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా అన్ని ప్రజా సంఘాలు, ఉద్యోగులు, విద్యార్థులు, యువజనులు పాల్గొని ప్రసంగిస్తున్నారు. ఆ తర్వాత ఆ విగ్రహాల చుట్టు పరిశ్రుభత, పచ్చదనం, పవిత్ర గురించి పట్టించుకోవడంలేదు. పట్టణాల్లో మున్సిపల్ అధికారులు, మండల కేంద్రాల్లో ఎంపీడీఓ, గ్రామాల్లో కార్యదర్శులు పట్టించుకోవడంలేదు. చాలా విగ్రహాల వద్ద కనీసం మొక్కలు పెంచట్లేదు. నాటినా వాటికి నీళ్ల పెట్టట్లేదు. ఆహ్లాకరవ వాతరణం ఉండేట్లుగా వాటిని తీర్చిదిద్దడానికి కలెక్టర్ స్థాయిలోనే నిధులు కేటాయించాలని వివిద సంఘాలు కోరినా పట్టించుకోవడంలేదు.

మహనీయుల విగ్రహాలకు ఏవి కట్టినా కఠిన చర్యలు

మహనీయుల విగ్రహాలకు కౌటౌట్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు, తోరణాలు, పోస్టర్లు ఇతర ఏవీ కట్టినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. విగ్రహాల వద్ద సీసీ కెమెరాలు పెట్టి పర్యవేక్షిస్తాం. మంగళవారం జరిగిన ప్రజా సంఘాల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నాం. పోలీస్, మున్సిపల్, రెవెన్యూ అధికారులు పర్యవేక్షిస్తారు. విగ్రహాలకు ఏవీ కట్టకూడదని, కడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామనే బోర్డుల్ని ఏర్పాటు చేయాలని ఆదేశించాం. మహనీయుల్ని గౌరవించుకోవడం అందరి బాధ్యత.

- శరత్, సంగారెడ్డి కలెక్టర్

ఆర్ఎంపీల సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

ఆర్ఎంపీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు క్యాంప్ కార్యాల యంలో ఆర్.ఎం.పి వైద్యుల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 428 జీవో ప్రకారం ప్రభుత్వం దవఖనలలో సంవత్సరం శిక్షణ తీసుకున్నామని తెలిపారు. ఆర్.ఎం.పి వైద్యులకిచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మండల అధ్యక్షులు గీకూరు వేంకటేశం తో పాటు వివిధ మండలాల అధ్యక్షులు అధ్యక్షులు శ్రీనివాస్, ఈ రాంచంద్రం, డి .దేవేందర్ రెడ్డి,శ్రీనివాస్, సత్యనారాయణ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడికి యత్నం



నవ తెలంగాణ - సిద్దిపేట

టీఎస్ పిఎస్ సి లీకేజీలో అవకతవకలపై సిట్టింగ్ జడ్జ్ తో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఎబివిపి ఆధ్వర్యంలో సిద్దిపేటలోని మంత్రి హరీశ్ రావు క్యాంప్ కార్యాలయం ముట్టడికి ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయకులు ప్రయత్నించారు. సిట్‌పై తమకు నమ్మకం లేదని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆత్మబలిదానాలపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి, నిరుద్యోగుల బతుకులు బజారున పడ్డాయని ఆవేదన వ్యక్తంచేశారు. క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు యత్నించిన విద్యార్థులను పోలీసులు అడ్డుకున్నారు. కొంతసేపు ఏబీవీపీ నాయకులు, పోలీసుల మధ్య ఉద్రిక్తత పరిస్థితి నెలకొన్నది. ఏబీవీపీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్ కు తరలించారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-మర్కుక్

పేదల సంక్షేమమే లక్ష్యం గా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీటీసిల ఫోరం మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన లింగాల బాలమణికి సిఎం సహాయ నిధి చెక్కును సర్పంచ్ గాయిత్రి బాలనర్సయ్య, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబు యాదవ్‌తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పత్తి అంజనేయులు,బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు బి. మహేష్ యాదవ్,నాయకులు మేర కృష్ణ ,శ్రీశైలం యాదచ్,నర్సింలు, బాను,సత్తయ్య, తదితరులున్నారు.

క్లీన్ చేస్తుండగా పేలిన తుపాకి



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

తుపాకిని క్లీన్ చేస్తుండగా పేలడంతో హెడ్ కానిస్టేబుల్‌కు గాయాలైన సంఘటన సిద్దిపేట పట్టణంలో కలకలం రేపింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామానికి చెందిన సుతారి రాజశేఖర్ 2013 బ్యాచ్‌హెడ్ కానిస్టేబుల్‌గా హెడ్ క్వార్టర్స్ లో విధులు నిర్వహిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం నంగునూరు మండలం రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో మాబులేషన్ నిర్వహించగా, ఆ వేపన్స్‌ను మంగళవారం రాజశేఖర్ క్లీన్ చేస్తుండగా ఏకే47 గన్ లో ఉండే చీప్ కదలడంతో బుల్లెట్ ఒకసారిగా వెలుపలికి వచ్చి అతని భుజానికి తాగి కూడికన్ను మీదుగా బయటకు వెళ్లింది. గమనించిన తోటి పోలీసులు అతన్ని హుటాహుటిన సిద్దిపేట ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. అక్కడి నుండి హైదరాబాదులోని సరోజిని ఐ హాస్పిటల్ కు వైద్యులు రిఫర్ చేయడం తో అక్కడికి తరలించారు.

మహనీయుల జయంతికి ఏర్పాట్లు: కలెక్టర్ శరత్



నవతెలంగాణ-సంగారెడ్డి

మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శరత్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బాబు జగ్జీవన్‌రామ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావుపూలే ఉత్సవాలను పండుగలా జరుపుకోవాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, పాట పోటీలు నిర్వహించాలని సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. విగ్రహాల వద్ద ఫ్లెక్సీలు, తోరణాలు, ఇతర ప్రచార వస్తువులేవీ పెట్టకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారుల్ని ఆదేశించారు. ఉత్సవాహాల నిర్వహణపై పలువురు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడి పలు సూచనలు చేశారు. కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ గ్రామ, మండల స్థాయిల్లోనూ మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం కోసం స్థలం కేటాయించి భవనాన్ని నిర్మించాలన్నారు. వివక్ష పేరిట దాడులు జరుగుతున్నాయని వీటిని అరికట్టేందుకు ప్రతి నెలా పోలీస్, రెవెన్యూ అధికారులు సామాజిక, ప్రజా సంఘాలతో సమావేశాలు నిర్వహించాలన్నారు. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఏప్రిల్ 2న సర్వాయి పాపన్న వర్ధంతి ఉన్నందున అధికారికంగా నిర్వహించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సమావేశంలో అడిసినల్ ఎస్పీ వాణివిశ్వనాథ్, ఎస్సీ, బీసీ సంక్షేమాధికారి జగదీశ్, గిరిజనాభివృద్ధి అధికారి ఫిరంగి, డీఎస్పీ రవీందర్‌రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు బీరయ్య యాదవ్, దుర్గాప్రసాద్, దాసు, ప్రవీణ్ పాల్గొన్నారు.

వికలాంగుల జీవితాలలో వెలుగు నింపుతున్న కేసీఆర్ ప్రభుత్వం



ఆర్థిక. ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

నవతెలంగాణ - పటాన్ చెరు

సమాజంలో అత్యంత వివక్షకు, అపహాస్యాలకు, అవమానాలకు, అన్యాయాలకు, పీడనకు గురవుతున్న దివ్యాంగుల జీవితాల్లో సీఎం కేసీఆర్ వెలుగు నింపుతున్నారని ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మంగళవారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా 250 మంది దివ్యాంగులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చేతులమీదుగా ద్విచక్ర వాహనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఏ కార్యక్రమం చేపట్టిన సంచలమేనని దివ్యాంగుల కోసం మూడు కోట్ల రూపాయలతో 250 ద్విచక్ర వాహనాలు పంపిణీ చేయడం సంతోషకరంగా ఉందన్నారు. ప్రజలందరూ ఎమ్మెల్యే ను గుండెలనిండా ఆశీర్వదించాలని కోరారు. ఒకవైపు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతూ మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాలతో పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని కితాబునిచ్చారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు త్వరలోనే ముఖ్యమంత్రి తో చర్చించి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయమును పటాన్ చెరులో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే 250 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులకు త్వరలోనే సీఎం కేసీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.అనంతరం పటాన్ చెరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుండి రిలయన్స్ ఇండస్ట్రీస్ వరకు 10 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించ తలపెట్టిన మంచి నీటి పైపులు నిర్మాణ పనులకు మంత్రి హరీష్ రావు శంకుస్థాపన చేశారు.వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా 250 మంది దివ్యాంగుల కు ద్విచక్ర వాహనాలు పంపిణీ చేయడం పట్ల ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని వికలాంగుల సంస్థ తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. వికలాంగుల కార్పొరేషన్ తరపున ప్రతి సంవత్సరం పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందించడంతోపాటు స్వయం ఉపాధి అందించేందుకు రుణాలు అందిస్తున్నామని తెలిపారు. శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ వికలాంగుల కోసం ద్విచక్ర వాహనాల పంపిణీ చేయడం గొప్ప కార్యక్రమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మంజు శ్రీ జయపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, దివ్యాంగులు పాల్గొన్నారు.

తల, మొండెం వేరుచేసి.. వ్యక్తి దారుణ హత్య



- భూతగాధాలతో సోదరుడి కొడుకు ఘాతుకం
- తలను వేరు చేసి ఊరిలో తిరిగిన నిందితుడు
- అంతటితో ఆగకుండా ఫేస్‌బుక్‌లో అప్లోడ్
- చివరకు జహీరాబాద్ రూరల్ పీఎస్‌లో లొంగుబాటు!

నవతెలంగాణ-ఝరాసంగం

భూ తగాదాలతో తన సొంత సోదరుడి కొడుకు చేతిలోనే ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. తల్వార్‌తో తల, మొండెంను వేరే చేసిన నిందితుడు.. తలను పట్టుకుని గ్రామ వీధుల్లో తిరుగుతూ అందరినీ భయభ్రాంతులకు గురి చేశాడు. అంతేకాకుండా ఈ తతంగాన్ని ఫేస్‌బుక్‌లో అప్లోడ్ చేసి వికృత ఆనందాన్ని పొందాడు. ఈ ఘోర ఘటన ఝరాసంగం మండంలోని బర్దిపూర్ గ్రామంలో మంగళవారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బర్దిపూర్ గ్రామానికి చెందిన బండమీది చంద్రయ్య(60)కు ముగ్గురు అన్నదమ్ములు ఉన్నారు. ఈ నలుగురికి మొత్తంగా 32 ఎకరాల భూమి ఉండేది. అయితే భూ పంపకాలు జరిగినప్పుడు ముగ్గురికి సమాన పాలు పంచగా.. చంద్రయ్యకు మాత్రం అందరి సమక్షంలోనే రెండెకరాల భూమిని అదనంగా కేటాయించారు. కాగా ప్రస్తుతం ఆ రెండెకరాలో భూమిలో తమకూ వాటా వస్తుందని ఓ సోదరుడి కుమారుడు రాకేష్ తరచూ చంద్రయ్యతో గొడవ పడుతున్నాడు. ఈ క్రమంలో మంగళవారం చంద్రయ్యను పొలం పక్కన గల అటవీ భూమిలో రాకేష్ తల్వార్‌తో నరికి హత్య చేశాడు. తల, మొండెంను వేరు చేసి.. ఆటోలో వీధుల గుండా తిరుగుతూ తలను తన ఇంటి వద్దకు తీసుకెళ్లి.. అక్కడి నుంచి అదే ఆటోలో మండల కేంద్రమైన ఝరాసంగం తీసుకువచ్చి ఓ పెట్రోల్ బంక్ పక్కన పడేసి అక్కడినుంచి పరారయ్యాడు. దీంతో అటు గ్రామంలో, ఇటు మండల కేంద్రంలో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. అంతేకాకుండా ఓ దుశ్చర్యను ఫేస్‌బుక్‌లో అప్లోడ్ చేయడంతో మండలంలో ఒక్కసారిగా కలకలం రేగింది. మృతుడికి ఓ కుమారుడు, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. కాగా జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో నిందితుడు లొంగిపోయినట్టు సమాచారం. హద్నూర్ ఎస్సై వినయ్‌కుమార్, స్థానిక ఎస్సై రాజేందర్‌రెడ్డిలు ఘటనా స్థలాన్ని పరిశీలించి.. మొండెండను ఆటోలో ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలి



అఖిల భారత కిసాన్ సభ జాతీయ కార్యదర్శి డాక్టర్ విజ్జు కృష్ణన్

నవ తెలంగాణ - సిద్దిపేట

'స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలి. స్వామినాథన్ కమిషన్ సిఫారసు ప్రకారం పొద్దు తిరుగుడు క్వింటాలుకు రూ.10,500 ఇవ్వాలి' అని అఖిల భారత కిసాన్ సభ జాతీయ కార్యదర్శి డాక్టర్ విజ్జు కృష్ణన్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పొద్దు తిరుగుడు మార్కెట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో రైతు ఉత్పత్తులకు సరైన ధరలేక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఆన్ లైన్ లో పంట నమోదు కాకపోవడం వలన కొనుగోలు చేయడం లేదని అన్నారు. మార్కెట్ కు తెచ్చిన మొత్తం పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నిబంధన పేరుతో రైతులను మార్కెట్ కు దూరం చేయవద్దని అన్నారు. కల్తీ విత్తనాలు, అడవి పందులు, కోతులు, చిలకల వలన దిగుబడి తగ్గిందని అన్నారు. మార్కెట్‌లో ఇప్పటి వరకు 9,500 క్వింటాళ్ల పొద్దు తిరుగుడు కొనుగోలు చేశారన్నారు. ప్రయివేటు వ్యాపారులు పొద్దు తిరుగుడు క్వింటాలుకు రూ.4 వేల నుంచి 5,500 మాత్రమే కొనుగోలు చేస్తున్నారన్నారు. దీని వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. గత సంవత్సరం ఓపెన్ మార్కెట్ వలన క్వింటాలుకు రూ.7500 వరకు వెళ్ళిందని, నేడు మద్దతు ధర రూ.6,400 ఉందని, కానీ తాలు, తరుగు పేరుతో రేటును కత్తరిస్తున్నారని అన్నారు. స్వామినాథన్ కమిషన్ ప్రకారం పొద్దు తిరుగుడు క్వింటాలుకు రూ.10,500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు ఉచిత భోజనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్‌లోని సమస్యలను మార్కెట్ కార్యదర్శి వెంకటేశ్వర్లుకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, లెల్లాల బాలకృష్ణ, జిల్లా అధ్యక్షులు చల్లారపు తిరుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నక్కల యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పది దాటినా పత్తాలేని పంతుళ్లు



- మధ్యాహ్నం 12 గంటలకంటే ముందే పాఠశాల తాళాలు పర్యవేక్షించని పై అధికారులు
- పట్టించుకోని అధికారులు

నవ తెలంగాణ టేక్మాల్

వేసవి తాపం తీవ్రం కావడంతో ప్రభుత్వం పాఠశాలలను మధ్యాహ్నం వరకే నిర్వహించాలని ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఉదయం 8 గంటల నుంచి ప్రారంభించాల్సిన పాఠశాలలను ఉపాధ్యాయులు రాకపోవడంతో విద్యార్థులు ఆరు బయటనే ఆటపాటలతో కాలక్షేపం చేస్తున్నారు. మధ్యాహ్న భోజనం చేయాల్సిన విద్యార్థులు పాఠశాలలో వంటలు చేయకపోవడంతో అక్షయపాత్ర కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి దాపురించింది. చిన్నారులను పాఠశాలకు వదిలి వెళ్లిన తల్లిదండ్రులు ఏదో ఒక పని మీద గ్రామ శివారులలో వ్యవసాయం పనులు సాగిస్తున్నారు. సాయంత్రం తల్లిదండ్రులు వచ్చేటప్పటికీ పిల్లలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మంగళవారం ఉదయం మండల పరిధిలోని, బర్దిపూర్ ప్రాథమిక పాఠశాల, గొల్లగూడెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఆరుబయట ఆటలాడుకోవడం గమనించిన విలేకరుల బృందం విద్యార్థులను ఆరా తీయగా పలు ఆసక్తికరమైన విషయాలు బయటకు వచ్చాయి. ఒక్కో పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ వంతులవారీగా పాఠశాలకు రావడం... మెదక్ జిల్లా కేంద్రం నుంచి మరికొంతమంది, సంగారెడ్డి జిల్లా కేంద్రం నుంచి మరికొంతమంది ఉపాధ్యాయులు వేళాపాలలేకుండా వచ్చి పోతున్నారనే ఆరోపణలున్నాయి. ఈ విషయంపై మండల విద్యాధికారికి ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం కొసం మెరుపు.

లోకకళ్యాణార్థం యాగాలు





నవతెలంగాణ హవెలిఘనపూర్

లోకకళ్యాణార్థం ప్రతి ఏటా యాగాలు హెూమాలు నిర్వహిస్తున్నామని, తెలంగాణలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి అన్నారు. హవేలీఘన్పూర్ మండలం కూచన్ పల్లి గ్రామంలోని తన వ్యవసాయ క్షేతంలో సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మంగళవారం సుదర్శన నరసింహ యాగాన్ని వేద పండితులు నిర్వహించారు. కరువు కాటకాలు దరిచేరకుండా వర్షాలు సమృద్ధిగా పడాలని యాగం సందర్భంగా ప్రార్థించారు. పంచామృతాలతో అభిషేకం చేశారు. స్వామివారికి తులసీ నామార్చన, అమ్మవారికి కుంకుమార్చన శాస్త్రోక్తంగా జరిగాయి. హవేలీ ఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, పాపన్నపేట టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, రామాయంపేట మాజీ ఏఎంసి చైర్మన్ గంగా నరేందర్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమంత్ రెడ్డి, హవేలి ఘనపూర్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, సర్పంచులు దేవ గౌడ్, నోముల సవిత శ్రీకాంత్, యామిరెడ్డి, మన్నె లక్ష్మీనారాయణ, మంద శ్రీహరి, సౌందర్య వినోద్, సరిత సాయ గౌడ్, నార్ల సంధ్యారాణి సాయిలు, రాజు నాయక్ , సుభాష్, సిద్ద గౌడ్, రాజి రెడ్డి, శివ ప్రసాద్ రావు, రవి తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల్లో నీలం మధు

నవతెలంగాణ-పటాన్‌చెరు



మండలంలోని కర్దనూర్ గ్రామంలో జరుగుతున్న శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం, బీరప్ప స్వామి కళ్యాణంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధుముదిరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కాగా ఆయనకు ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు కర్దనూర్ గ్రామ ప్రారంభం నుంచి దేవాలయం వరకూ బైక్ ర్యాలీ నిర్వహించి ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం నీలం మధుకు గజమాల వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఉపసర్పంచ్ పల్లె శ్రీశైలం, కుర్మ సంఘం అధ్యక్షులు భూపాల్, ఉపాధ్యక్షులు మల్లికార్జున్, గోపాల్, మల్లేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు

నవతెలంగాణ-సదాశివపేట



రుణాలు చెల్లించాలని బ్యాంకు అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని.. రైతులకు ఏమి జరిగినా బ్యాంకు వారిదే బాధ్యత అని తెలంగాణ మంజీరా రైతు సమైక్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ అన్నారు. మంగళవారం రైతు సమైక్య కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ఒక లక్ష లోపు ఉన్న రైతు రుణాలను మాఫీ చేస్తామని సీఎం కేసీఆర్ గతంలో హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు చేయలేదన్నారు. దీంతో బ్యాంకు అధికారులు గ్రామాల్లో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలన్నారు. లేనియెడల రైతు సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు సంగ్‌శెట్టి, శశిధర్, అమృత్, సంగ్రామ్ రావు, నారాయణరెడ్డి, మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.

గీతంలో ఘనంగా అచీవర్స్ డే

- విద్యార్థులకు నియామక పత్రాల అందజేత
- 800 విద్యార్థులను ఎంపిక చేసిన 200 కంపెనీలు
- 25 వేల బ్రిటీష్ పౌండ్ల గరిష్ఠ వేతనాన్ని ఆఫర్ చేసిన వర్చూషా ఇంటర్నేషనల్
- 72 మందిని ఎంపిక చేసిన ప్రొడాప్ట్

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో కెరీర్ గైడెన్స్ సెంటర్ మంగళవారం విజేతల దినోత్సవాన్ని (అచీవర్స్ డే)ను ఘనంగా నిర్వహించింది. ప్రాంగణ నియామకాల్లో ఎంపికైన ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్, ఫార్మసీ, సైన్స్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్స్ విద్యార్థులకు నియామక పత్రాలతో పాటు విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించడానికి సీట్లు పొందిన అభ్యర్థులకు ప్రవేశ పత్రాలను అందజేసింది. 2022-23 విద్యా సంవత్సరంలో దాదాపు 200 దేశీయ, బహుళ జాతి కంపెనీలు హైదరాబాద్ గీతమ్ ప్రాంగణ నియామకాలను నిర్వహించి, 800 మంది బీటెక్, ఎంటెక్, బీబీఏ, బీకాం, ఎంబీఏ, బి.ఫార్మ న్, బీఎస్సీ, ఎమ్మెస్సీ, బీఏ విద్యార్థులను ఎంపిక చేసినట్టు గీతం వర్గాలు ప్రకటించాయి. కొంతమంది విద్యార్థులు విదేశాలలో ఉన్నత విద్యాభ్యాసం కోసం దరఖాస్తు చేసుకుని ప్రవేశార్హత సాధించారన్నారు, అమెరికాలోని సెంట్రల్ మిచిగాన్ విశ్వవిద్యాలయం, కాలిఫోర్నియా స్టేట్ వర్సిటీ, జార్జ్ మేసన్ విశ్వవిద్యాలయం, జార్జి వాషింగ్టన్ వర్సిటీ, నార్త్ ఈస్టర్న్ విశ్వవిద్యాలయం - బోస్టన్, టెక్సాస్ ఏ అండ్ ఎం వర్సిటీ, స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ న్యూయార్క్, యూనివర్సిటీ ఆఫ్ సిన్సినాటి, యూనివర్సిటీ ఆఫ్ మేరీలాండ్-బాల్టిమోర్, ఆరిజోనా స్టేట్ వర్సిటీలతో పాటు బ్రిటన్ లోని యూనివర్సిటీ ఆఫ్ బర్మింగ్రామ్, డెన్మార్క్ లోని టెక్నాలజీ విశ్వవిద్యాలయాలలో ఆయా విద్యార్థులు ప్రవేశాలు పొందినట్టు తెలియజేశారు. ఇప్పటివరకు అత్యధిక విద్యార్థులు ఐటీ సేవలతో పాటు పలు బహుళజాతి కంపెనీలు, ఫార్మాస్యూటికల్ పరిశ్రమలలో ఉద్యోగాలు పొందినట్టు చెప్పారు. మేనేజ్‌మెంట్ విద్యార్థులు రూ.13.58 లక్షల గరిష్ఠ వార్షిక వేతనం, నెక్స్, ఫార్మసీ విద్యార్థులు రూ.9 లక్షల చొప్పున, బీఏ విద్యార్థులు రూ. 6.5 లక్షల గరిష్ఠ వార్షిక వేతనాలకు ఎంపికైనట్టు తెలిపారు. వర్చూషా (ఇంటర్నేషనల్) గీతం విద్యార్థిని 25 వేల బ్రిటీష్ పౌండ్ల (రూ.23.09 లక్షల) వార్షిక వేతనంతో ఎంపిక చేయగా, అమెజాన్ (రెండు వేర్వేరు ఉద్యోగాల కోసం) రూ.17.38 లక్షలు, రూ.14 లక్షల గరిష్ఠ వార్షిక వేతనం, సెలిగో ఇండియా రూ. 1.3 లక్షలు, ఇంటెల్లిపాట్, ఓపెన్ టెక్స్ రూ. లక్ష చొప్పున, కొలిన్స్ ఏరోస్పేస్ 8.75, 8 లక్షలు (వేర్వేరు ఉద్యోగాల కోసం), డీబీఎస్, మోడల్ ఎన్, బెగ్గర్ అనలిటిక్స్ రూ.8.5 లక్షలు, డెల్ టెక్నాలజీస్, 42గేర్స్ మొదలిటి సిస్టమ్స్ రూ.8 లక్షల చొప్పున, అలోవెక్స్ రూ.7.5 లక్షలు, కోడింగ్ రూ.7.36 లక్షలు, డీసీఎస్ డిజిటల్ రూ.7 లక్షలు, స్టెల్లంటిస్ రూ.7.65, 6 లక్షలు (వేర్వేరు ఉద్యోగాలు), బోష్ రూ.7,5 లక్షలు (నేర్వేరు ఉద్యోగాలు), హిటాచీ వంతారా రూ.6.5 లక్షలు, ఇంక్యూర్స్ రూ.6.25 లక్షలు, యాప్స్ అసోసియేట్స్, ఫ్లేయర్ ఫైనాన్షియల్ . టెక్నాలజీస్, నేలీక్స్, ప్రొడక్ట్, రియల్ వేరియబుల్, స్కిల్లిష్, టెక్నోవర్ట్, టెక్ సిస్టమ్స్, వేరిజోన్ రూ.6 లక్షల చొప్పున వార్షిక వేతనాలను ఆఫర్ చేసినట్టు పేర్కొన్నారు. మొత్తంమీద రూ.5.18 లక్షల సగటు వార్షిక వేతనాన్ని గీతం బీటెక్ విద్యార్థులు పొందినట్టు తెలిపారు.



గీతం, హైదరాబాద్ ప్రాంగణం నుంచి ప్రొడాప్ట్ 72 నుండి విద్యార్థులను ఎంపిక చేయగా, ఈఐ నహెసైక్యూర్ 40, వర్చూషా 36, పిల్లిష్ 32, విమా బ్యాట్స్ 30, ఈనె ట్రీడీఎస్ 29, నాల్యూమొమెంటం 77, టీసీఎస్. వింజా 76మందితో పాటు మరిన్ని కంపెనీలు విద్యార్థులను ప్రాంగణ నియామకాలలో ఎంపిక చేశాయన్నారు. ఇవేకాక, ఫెడ్ఎక్స్, ఫెడరల్ బ్యాంక్, అక్సేని పార్టనర్స్, ఎంఆర్ఎఫ్, కరూర్ వైశ్యా బ్యాంక్, కార్ కేనీఏఆర్), కోర్ ఏఐ, దిన్యూత కంపెనీ, ఎంఏక్యూ సాఫ్టేర్, నాల్సాస్ట్, టెక్ మహీంద్రా, వెమ్ టెక్నాలజీ, ఓజ్ హెల్త్ కేర్ వంటి పలు పేరొందిన జాతీయ, అంతర్జాతీయ సంస్థలు తమ అవసరాలకు అనుగుణంగా గీతం విద్యార్థులను ఎంపిక చేసుకున్నట్టు వివరించారు. ఈ అచీ వర్స్ డేకి అతిథులుగా ఎర్నెస్ట్ అండ్ యంగ్ (ఈన్నె వాటాదారు జార్జి కలియత్, అసిస్టెంట్ డైరెక్టర్ అమోగ్, బోష్ (బీజీబ్ల్యూ) హైదరాబాద్ ఉపాధ్యక్షుడు కిరణ్ సుందర రామన్, సెలిగో ఏపీఏసీ మానవ వనరుల విభాగాధిపతి మనీష, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్చర్ తెలంగాణ విభాగం చెరన్ శంకర్ దోని, ప్రొడాప్ట్ మానవ వనరుల విభాగం అసోసియేట్ డైరెక్టర్ వినోద్ కుమార్ వెంగా పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అద్వితీయమైన కృషి చేస్తున్న అధ్యాపకులను గీతం హైదరా బాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు అభినం దించారు. స్పష్టమైన లక్ష్యం లేదా లక్ష్యాలు ఉన్న వ్యక్తులు తమ గమ్యాన్ని గుర్తెరిగి, విజయం సాధిస్తారని ఉద్ఘాటిం చారు. తొలుత, గీతం కెరీర్ గైడెన్స్ విభాగం డైరెక్టర్ డాక్టర్ నాతి వేణుకుమార్ స్వాగతోపన్యాసం చేయగా, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ నెస్ట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అక్కలక్ష్మి వందన సమర్పణ చేశారు. చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ క్రిష్ సంగేగడ్డ, ప్రొఫెసర్ జయశంకర్ వారియర్, ప్రోవీసీ (అకడమిక్స్), రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సి పాల్ ప్రొఫెసర్ ఎన్., సీతారామయ్య, పలువురు డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్ళు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, వివిధ కంపెనీలకు ఎంపికైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



క్రషర్ కోసం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు

నవతెలంగాణ-కంది

మండలములోని ఎర్దనుర్‌తాండా గ్రామ శివారులో ఉన్న క్రషర్ మైనింగ్ పనులు నిర్వహించడానికి మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ వీర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. అయితే ఈ సేకరణలో గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొని వ్యతిరేకించారు. క్రషర్ నిర్మాణం చేపడితే ప్రజలకు కలిగే నష్టాల గురించి దాదాపు 36 మంది జిల్లా అడిషనల్ కలెక్టర్‌కి వినతి పత్రాలు అందజేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు దాదాపు 7 మంది వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

నవతెలంగాణ-న్యాల్‌కల్

గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సంగారెడ్డి జెడ్పీ సీఈఓ ఎల్లయ్య హెచ్చరించారు. మండలంలోని ఖలీల్ పూర్, మిర్జాపూర్ (బి) గ్రామ పంచాయతీల్లో గల పల్లె ప్రగతి, స్మశానవాటిక, డంపింగ్ యార్డ్, నర్సరీ, ఏవెన్యూ ప్లాంటేషన్, మొక్కల పెంపకంతో పాటు ఆయా గ్రామాల పంచాయతీ రికార్డులను మంగళవారం ఆయన తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయానికి వెళ్లి.. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి అధికారులను అడిగి తెల్సుకున్నారు. ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి, ఎంపీఓ సురేష్, గ్రామ సర్పంచ్ నిర్మలా జగన్నాథ్ రెడ్డి , పంచాయతీ కార్యదర్శి గాయత్రి, శిల్ప ఉన్నారు.



జోగినాథ ఉత్సవాలకు ప్రభుత్వం నుంచి రూ.20 లక్షలు మంజూరు

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేటలో జరగనున్న జోగినాథ రథోత్సవాల నిర్వహణ కోసం ప్రభుత్వం రూ.20 లక్షలు మంజూరు చేసిందని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ తెలిపారు. మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో మంజూరి పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జోగినాథ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని రథోత్సవం కమిటీకి సూచించారు. ఘనమైన చరిత్ర కలిగిన జోగినాథ రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందనీ, అందోల్ మండలం పరిధి లోనించే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి అనేకమంది భక్తులు హాజరవుతుంటారన్నారు. వారి సౌకర్యార్థం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు క్రాంతి కిరణ్ చెప్పారు. నిధుల మంజూరు కి సహకరించిన మంత్రి హరీశ్‌రావు కు కృతజ్ఞతలు చెప్పారు.



కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతీ వార్డులో కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి కోరారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వంద శాతం అంధత్వ నివారణే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాలను ప్రారంభించారని తెలిపారు. ఉచితంగా కంటి పరీక్షలు, కంటి అద్దాలను పంపిణీ చేయడంతో పాటు అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు సైతం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అనిరుద్ రెడ్డి, సీనియర్ నాయకులు బాల్‌రాజ్, కాలనీ వాసులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎల్లమ్మ తల్లి జాతరలో పాల్గొన్న కాట సుధారాణి

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న ఎల్లమ్మ తల్లి జాతరలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధారాణి పాల్గొని.. అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యాక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, మద్ది ప్రతాప్ రెడ్డి, గోవర్ధన్ గౌడ్, సర్పంచ్ నీలమ్మ, ఉప సర్పంచ్ సత్తయ్య, శంకర్, వార్డ్ సభ్యులు నరేందర్, పద్మ, వెంకటేష్, నాయకులు నర్సింగ్ రావు, మహిపాల్ రెడ్డి, దయాకర్ రెడ్డి, మల్లేష్ యాదవ్, విజయ్, యాదగిరి, సాయి, గిరి, కార్తీక్, రాజు గౌడ్, అనిల్, మల్లేష్, బాల్ రాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణ పథకాలు

- అన్ని వర్గాల ఆర్థికాభ్యున్నతి బీఆర్ఎస్‌తోనే సాధ్యం
- బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు



ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తున్నాయని పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్‌చెరు మండలం పాటి గ్రామ శివారులోని ప్రయివేటు ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పటాన్‌చెరు మండల ఆత్మీయ సమ్మేళనంలో.. రాబోయే రోజుల్లో అవలంబించాల్సిన విధి విధానాలపై ఎమ్మెల్యే పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. 22 ఏండ్లుగా బీఆర్ఎస్ అభివృద్ధికి సైనికుల వలే కృషి చేస్తున్న కార్యకర్తలందరికీ పార్టీ రుణపడి ఉంటుందన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అనంతరం పటాన్ చెరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన గురుతర బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ప్రతి గ్రామంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు సిఎస్ఆర్ నిధులతో ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. కులం మతం పేరుతో విద్వేష రాజకీయాలకు పాల్పడుతున్న బీజేపీని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. నియోజకవర్గంలో ఒక్క గుడికి సున్నం వేయని బీజేపీ నాయకులు నేడు హిందూ మతానికి ప్రతినిధుల మని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు .లౌకిక వాదానికి పెద్దపీటవేస్తూ నియోజకవర్గంలో 170 కి పైగా గుడులు, మసీదులు, ఆశిర్ఖానాలు, దర్గాలు చర్చిలను నిర్మించిన పుటికి ఎప్పుడు ఎక్కడ ప్రచార ఆర్భటాలకు తావివ్వలేదన్నారు. ఎన్నికల సీజన్ మొదలు కావడంతో ప్రతి పక్ష పార్టీలు కల్ల బొల్లి కబుర్లు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే పరిస్థితులు ఉత్పన్నమవుతాయని, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ సైనికుల వలె తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు పాండు, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, నాయకులు దశరథ్ రెడ్డి వెంకట్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పాలక వర్గం ప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్తమ పంచాయతీలకు అవార్డులు అందజేత







నవతెలంగాణ-అమీన్‌పూర్, మునిపల్లి, న్యాల్కల్

జాతీయ పంచాయతీరాజ్ పురస్కారం 2021-2022.. దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కార అవార్డులను సోమవారం మంత్రి హరీశ్ రావు చేతుల మీదుగా అంద జేశారు. అందులో భాగంగా అమీన్‌పూర్ మండలంలోని జానకంపేట ఉత్తమ అవార్డు అందుకుంది. సంగారెడ్డి జిల్లా స్థాయిలో జానకంపేట గ్రామ పంచాయతీకి నీరు సమృద్ధి గల గ్రామం థీమ్లో జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు వచ్చింది. అలాగే మునిపల్లి మండలంలోని కంకోల్, న్యాల్కల్ మండలంలోని హుస్సేలి పంచాయతీలకు ఉత్తమ అవార్డులు వచ్చాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాండు యాదవ్, గౌడిగామ విశ్వనాథం, సుధారాణి వెంకట్‌రెడ్డిలు మాట్లాడుతూ.. జిల్లా స్థాయిల్లో గ్రామాలకు ఉత్తమ అవార్డులు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డును అందుకున్న స్ఫూర్తితో మరింత కష్టపడి పనిచేస్తామని.. అధికారుల సహాయ సలహాలు సూచనలతో ముందడుగు వేస్తూ గ్రామాన్ని మరింత 9 రంగాలలో ఆదర్శంగా ఉంచేందుకు సర్వశక్తుల కృషి చేస్తామని చెప్పారు. గ్రామాభివృద్ధికి మెరుగైన కార్యాచరణ ఏర్పాటు చేసుకుని ప్రణాళిక వారిగా అన్ని పనులు పూర్తి చేస్తామన్నారు. గ్రామ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు గౌడిగమ శైలజ శివశంకర్, ఎంపీడీఓ అంజనీదేవీ, ఎంపీఓ అండాలమ్మ, కంకోల్ పంచాయతీ కార్యదర్శి సంతోష, జానకంపేట పంచాయతీ కార్యదర్శి శివలక్ష్మి, హుస్సేలీ పంచాయతీ కార్యదర్శి నాగభూషణం, జానకంపేట ఉపసర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు లావణ్య, విజయ్ కుమార్, కుమార్, నరసమ్మ, మల్లేష్, శ్రీలత సుధాకర్, స్వాతిశేఖర్, కిరణ్, కో ఆప్షన్ మెంబర్ సత్యనారాయణ తదతరులు పాల్గొన్నారు.

ప్రమాద సమయాల్లో 'సీపీఆర్' ప్రాణం నిలబెడుతుంది



నవతెలంగాణ-జహీరాబాద్

రోడ్డు ప్రమాదాలు, ప్రమాద ఘటనలు జరిగినప్పుడు ప్రాణాలు కాపాడడంలో సీపీఆర్ ప్రక్రియ చాలా కీలకంగా పని చేస్తుందని.. ఈ విధానంపై పోలీస్ సిబ్బంది ప్రతీ ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని డీఎస్పీ వి.రఘు అన్నారు. మంగళవారం పోలీస్ స్టేషన్ పరిధిలో రాష్ట్ర రోడ్ సేఫ్టీ ఆర్ఐ వై.వి.ప్రతాప్, ఈఎంఆర్ఐ ప్రతినిధి జావేద్ ఆధ్వర్యంలో సిపిఆర్ (కార్డియో పుల్మనరీ రిససిటేషన్) పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. అనుకోని సంఘటనలు, ప్రమాదాలు జరిగిన సమయంలో మనిషి గుండె స్తంభించినప్పుడు, ఊపిరి తిత్తులలో శ్వాస తీసుకోవడం సమస్యగా మారినప్పుడు వారి ప్రాణాలు కాపాడడం కోసం హృదయ, శ్వాసకోశ పునరుజ్జీవ చర్య చాలా కీలకంగా పని చేసి స్తంభించిన గుండె తిరిగి పని చేసే విధంగా సిపిఆర్ ఉపయోగపడుతుందన్నారు. అయితే సిపిఆర్ ప్రక్రియ ఏ రకంగా చేయాలనే విషయంలో ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించడం కోసం రాష్ట్ర రోడ్ సెఫ్టీ, జీవికె ఈఎంఆర్ఐల సంయుక్త ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రధానంగా కరెంట్ షాక్ తగిలినప్పుడు, రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో, అకస్మాత్తుగా స్పృహ కోల్పోయిన సమయంలో, శ్వాస సమస్యలు వచ్చి గుండె ఆగిపోయిన సందర్భాలలో సిపిఆర్ ప్రక్రియ ద్వారా ప్రాణాలను కాపాడవచ్చన్నారు. ఇలాంటి సమయాలలో ఛాతీ మీద పలుమార్లు బలంగా నొక్కడం వల్ల ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీఐ తోట భూపతి, ఎస్సై శ్రీకాంత్ రాష్ట్ర రోడ్ సేఫ్టీ ఆర్ఐ. వై.వి.ప్రతాప్, ఈఎంఆర్ వై.డాక్టర్ జావీద్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు ఐక్యమత్యంతో ముందుకుసాగాలి

- ఎన్నికల సమయం ఆసన్నమైంది.. యుద్ధానికి సిద్ధమవ్వాలి
- రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మెన్ చింతా ప్రభాకర్

నవతెలంగాణ-సదాశివపేట



ఎన్నికల సమయం ఆసన్నమైందని.. కార్యకర్తలందరూ ఐక్యమత్యంతో ముందుకుసాగి మూడోసారి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలించాలని రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ పిలుపునిచ్చారు. సదాశివపేట పట్టణంలో మంగళవారం చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. తెలంగాణలో ప్రవేశపెట్టిన పథకాలను నేడు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. అన్ని వర్గాల, రంగాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ అహర్నిషలు కృషి చేస్తున్నారన్నారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, మిషన్ భగీరథ, కాళేశ్వరం, మిషన్ కాకతీయ లాంటి ఎన్నో పథకాలను తీసుకువచ్చి.. బంగారు తెలంగాణకు బాటలు వేశారని కొనియాడారు. బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందని.. కాబట్టి మరోమారు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని భారీ మెజార్టీతో గెలించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. సంగారెడ్డి నియోజకవర్గంలో గల ఎన్నికల్లో జగ్గారెడ్డిని ఎమ్మెల్యే గెలిపిస్తే.. ఫలితం లేకుండా పోయిందన్నారు. కనీసం ప్రజలకు అందుబాటులో కూడా ఉండలేదని.. అపాయింట్మెంట్ కూడా దొరకని పరిస్థితి ఉన్నదని ఆరోపించారు. కానీ చింత ప్రభాకర్ ప్రతి నిత్యం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తూ.. ప్రజల మధ్యే ఉంటున్నారన్నారు. ఇలాంటి ప్రజా నాయకుడిని ఈసారి ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, సీడీసీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నరహరి రెడ్డి, సదాశివపేట పట్టణ అధ్యక్షులు మల్లన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, పీఎంఆర్ డెవలప్మెంట్ చైర్మెన్ కౌన్సిలర్ పులి మామిడి రాజు, కౌన్సిలర్లు సాతాని శ్రీశైలం, రవి, శివకు మార్, శివలక్ష్మి గౌడ్, కంది ఇంద్రమోహన్ గౌడ్, శ్రీనివాస్, మహేశ్వరి వీరేశం, పిల్లోడి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను లక్ష్యం వైపు నడిపించడమే 'కృష్ణవేణి' ధ్యేయం

- కృష్ణవేణి విద్యాసంస్థల చైర్మెన్ రాజు సంగాని

నవతెలంగాణ-పటాన్‌చెరు



గ్రామీణ ప్రాంత విద్యార్థులను రేపటి భావి భారత పౌరులుగా లక్ష్యం వైపు నడిపించడమే కృష్ణవేణి విద్యాసంస్థల ధ్యేయమని కృష్ణవేణి విద్యాసంస్థల చైర్మెన్ రాజు సంగాని అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని సీతారామపురం కాలనీలో గల కృష్ణవేణి టాలెంట్ పాఠశాల పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. 9వ తరగతి విద్యార్థులు 10 విద్యార్థులకు ఇచ్చిన వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు ఆడి పాడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ సంస్థల చైర్మన్ రాజు సంగాని పాల్గొని మాట్లాడారు. మంచి పనుల కు పునాది క్రమశిక్షణ అని, అది తమ స్కూల్లో ఉపాధ్యా యులు ద్వారా లభిస్తుందన్నారు. గమ్యం అనేది ఒక అవకాశం కాదని ఎన్నుకోవాల్సిన లక్ష్యం అని వివరించారు. కరస్పాండెంట్. ప్రిన్సిపాల్ నాగరాజు మాట్లాడుతూ.. గత 13 ఏండ్లుగా తమ విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని.. దానికి గతేడాది 10 వ తరగతి ఫలితాలే నిదర్శనమన్నారు. మండలంలోనే పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో గల కృష్ణవేణి పాఠశాలను అగ్రస్థానంలో నిలుపుతున్న తమ ఉపాధ్యాయులకు అభినందనలు అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆలరించాయి. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి విద్యాసంస్థల జోనల్ డైరెక్టర్ రామకృష్ణ, కృష్ణ నాయక్, హరిచంద్ర, కల్పన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

30న సీతారాముల కల్యాణం

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలోని స్థానిక కోదండ రామస్వామి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 30న సీతారాముల కళ్యాణానికి ఘనంగా ఏర్పాట్లు చేసినట్టు ఆలయ కమిటీ అధ్యక్షులు బురెడ్డిగారి భోజిరెడ్డి, జిన్నారం గ్రామపంచాయతీ సర్పంచ్ అంత రెడ్డిగారి లావణ్య శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ నీలం సంజీవ ,ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్, కోదండ రామాలయం పూజారి వేదాంతి లక్ష్మణాచార్యులు, మాజీ ఎంపీటీసి అంతిరెడ్డి గారి శ్రీనివాస్ రెడ్డి, నీలం నర్సింలు సురేంద్ర గౌడ్, నాగలూరి నరసింహ, ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 30వ తేదీ నుంచి ఏప్రిల్ 4 వరకు శ్రీరామనవమి ఉత్సవాలను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా పటాన్చెరు నియోజకవర్గం శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మ గౌని రవీందర్ గౌడ్, బీఆర్ ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్ లు హాజరుకానున్నారన్నారు. ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు 30వ తేదీ ఉదయం 10 గంటలకు భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరామ నవమి ఉత్సవాలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.



మతతత్వ, నియంతృత్వ బీజేపీ పతనం ఖాయం



నవతెలంగాణ-నారాయణఖేడ్

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని బీజేపీ ప్రభుత్వం అప్రజాస్వామికంగా, కుట్రపూరితంగా రద్దు చేసిందని.. అందుకు నిరసనగా మంగళవారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం సాక్షిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు డా పట్లోల సంజీవ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డిలు సంకల్ప సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ పై అనర్హత వేటు ప్రజాస్వామ్యానికి, భావ ప్రకటన స్వేచ్ఛకు గొడ్డలిపెట్టులాంటిదన్నారు. నాడు బ్రిటీష్ వాళ్ళ చెర నుంచి దేశ స్వాతంత్ర్యం కోసం తాను ఇచ్చిన మాటకు, తాను నమ్మిన సిద్ధాంతం కోసం భగత్ సింగ్ ఏ విధంగా కట్టుబడి ప్రాణాలు అర్పించాడో.. నేడు రాహుల్ గాంధీ కూడా ఈ మతతత్వ బిజేపీ పాలన నుంచి దేశాన్ని రక్షించేందుకు కంకణబద్దుడై ఉన్నాడని.. దేశంకోసం మళ్ళీ జన్మించిన అభినవ భగత్ సింగ్ అని కొనియాడారు. దేశ ఐక్యత - ప్రజాస్వామ్య పరిరక్షణకోసం రాహుల్ భారత్ జోడో యాత్ర చేపట్టడం, అదానీ, మోడీ చీకటి స్నేహం పై నిలదీయడం, అదానీ కంపెనీల వ్యవహారాలపై జేపీసీ వేయాలని పార్లమెంట్ వేదికగా పోరాటం చేయడంతో ప్రధాని మోడీకి కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయన్నారు. హిండెన్‌బర్గ్ షేర్ల కుంభకోణాన్ని రాహుల్ గాంధీ బయటకు తీయడంతో పాటు ఆ విషయంపై గట్టిగా పోరాటం చేస్తుండడంతో అది తట్టుకోలేకే నరేంద్ర మోదీ సర్కారు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. గౌతం అదానీ వివాదాన్ని డైవర్ట్ చేసి ప్రజల దృష్టి మళ్లించేందుకే రాహుల్ గాంధీపై అనర్హత వేటు అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీని నడిపిస్తున్న రాహుల్ గాంధీ కేసులకు భయపడే వ్యక్తి కాదన్నారు. లోక్ సభలో ఒక ఎంపీని అనర్హత వేటు వేయాలంటే, రాష్ట్రపతి, ఎన్నికల కమిషనర్‌తో సంప్రదించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. కానీ ఈ బీజేపీ ప్రభుత్వం స్వయం ప్రతిపత్తి గల సంస్థలను నిర్వీర్యం చేస్తున్నదని తెలిపారు. భారతీయ బ్యాంకుల నుండి సుమారు 10 ట్రిలియన్ రూపాయల డబ్బును కొల్లగొట్టిన 27 మంది వ్యాపారవేత్తలు మోడీ సొంత రాష్ట్రం గుజరాత్ చెందినవారేనని వారిపై ఎటువంటి చర్యలు తీసుకున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలకు రాహుల్‌గాంధీ దిక్సూచిలా కనిపిస్తున్నారని కేంద్రం రాహుల్ గాంధీపై ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు అందరూ రాహుల్ గాంధీకే అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్స్, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు అండగా ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్



నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ అండగా ఉంటుందని ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్ పేర్కొన్నారు. నిజాంపేట మండలం కల్వకుంట గ్రామానికి చెందిన దుద్దెడ స్వామిక్షైరంకొండ మురళి, నాంచారి నాగరాజు గౌడ్ చనిపోయారు. అదేవిధంగా నార్లపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు ఆడపిల్లలనున్న కూరాకుల మంజుల-అశోక్ మృత్యువాత పడ్డారు. మృతుల కుటుంబాల పరిస్థితిని ఫార్మస్ ఫస్ట్ ఫౌండేషన్ దృష్టికి కల్వకుంట రత్నగారి మహేందర్ రెడ్డి రెడ్డి తీసుకెళ్లగా ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్, అరోషికా రెడ్డి, ఆధ్వర్యంలో వారి కుటుంబాలకు రూ.1 లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించారు.

నవతెలంగాణ

3



మెదక్

బుధవారం 29 మార్చి 2023

చిరుధాన్యాలపై ప్రజలకు అవగాహన



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని సునీతా రెడ్డి కాలనీలో జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవానికి వచ్చిన ప్రజలకు పోషణ్ పాక్వాడ్ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు ఆయాలు చిరుధాన్యాలపై వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్. కౌన్సిలర్లు లతా రమేష్, లక్ష్మీ నాగేష్, బుచ్చే ష్ యాదవ్, రాజేందర్, సిడిపిఓ హేమా భార్గవి, సూపర్వైజర్ సరళ, అంగన్వాడి టీచర్లు. ఆయాలు స్వప్న, మౌనిక, రేణుక, పద్మ ,తదితరులు ఉన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

సీఎం కేసీఆర్ ప్రతి నిరుపేద ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ఇంటి వద్దకే ఆరోగ్య సేవా కార్యక్రమాలను తీసుకువచ్చి ఆదుకుంటున్నట్టు, ప్రభుత్వ పథకాలను ప్రజలు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తూప్రాన్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటి వెలుగు ఒక బృహత్తర కార్యక్రమమని ప్రతి ఒక్కరు కంటి వెలుగులో కంటి సమస్యలు ఉంటే పరీక్షలు చేయించుకుని మందులను వాడుకోవాలని సూచించారు. దేశంలోనే ఇలాంటి కార్యక్రమాలను చేపట్టలేదన్నారు. ఉచితంగా పరీక్షలు నిర్వహించి అద్దాలు, ఆపరేషన్‌లను చేయించి కంటి చూపు సమస్యలను పరిష్కరిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ గొల్లపల్లి సురెందర్‌రెడ్డి, సర్పంచ్ జంగం సుకణ్యతో పాటు వైద్య సిబ్బంది, పార్టీ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

పెద్ద శంకరంపేటలోని ఆయా పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు విగ్రాం రామా గౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ విగ్రాం శ్రీనివాస్ గౌడ్ ఆదేశానుసారం మంగళవారం పరీక్ష ప్యాడ్లను, పెన్నులను పంపిణీ చేశారు. పేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ బాలికల బాలుర ఉన్నత పాఠశాలలో, తెలంగాణ మోడల్ స్కూల్ కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మహంకాళి కృష్ణమూర్తి సిద్ధూ మణికంఠ లోకేష్ సుదీర్ పవన్ వెంకట్ కృష్ణ గౌడ్ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కుల సంఘాలకు ప్రొసీడింగ్ పత్రాల అందజేత



నవతెలంగాణ - నిజాంపేట

నిజాంపేట గౌడ సంఘానికి మండల పరిధిలోని చల్మేడ ముదిరాజ్ సంఘానికి మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి కమ్యూనిటీ హాల్‌లను నిర్మించుకోవడానికి మంగళవారం మండల బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కుల సంఘాలకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల సంఘాల అభివృద్ధికై మెదక్ ఎమ్మెల్యే పద్మహాదేవేందర్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఇరువురి సంఘాలకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్మెడ ఎంపీటీసీ బాల్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మహేష్, నిజాంపేట గౌడ కులస్తులు బజారు స్వామి గౌడ్, సిద్ధ గౌడ్, చిన్న అంజా గౌడ్, చిరంజీవిగౌడ్, రంజిత్ గౌడ్, బాగులుగౌడ్, బాలరాజు గౌడ్, కొండ గౌడ్, చల్మెడ ముదిరాజ్ సంఘ కులస్తులు తుమ్మల రమేష్, బొమ్మెన మల్లేశం, సురేష్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

అంధత్వాన్ని పారదోలాలి



నవతెలంగాణ-చేగుంట

అంధత్వాన్ని పారదోలి కళ్ళను జాగ్రత్తగా కాపాడుకోవాలని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ పేర్కొన్నారు. చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలో మంగళవారం స్థానిక సర్పంచ్ బస్కే స్వప్న అంజిరెడ్డిలతో కలిసి రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డాక్టర్లతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కంటి వెలుగు పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బృహత్తర కార్యక్రమంలో భాగంగా ప్రజలందరికీ కళ్ళు బాగుండాలని, దృఢ సంకల్పంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని రెండో విడతగా ఏర్పాటు చేశారన్నారు. కంటి చూపుతో బాధపడుతున్న వారికి కంటి వెలుగు ఎంతో ఉపయోగపడుతుందని, ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్, డాక్టర్ మనోహర్, ఎంపీటీసీ గాంధ్ల లతానందం, రెడ్డిపల్లి పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ మేకల పరమేష్, ఉప సర్పంచ్ రామచంద్రం, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్స్, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేస్తాం

మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ మెదక్ రూరల్

అసంపూర్తిగా ఉన్న మెదక్ ప్రెస్ క్లబ్ భవనాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి హామీనిచ్చారు. మంగళవారం మెదక్ కలెక్టరేట్‌లో నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దొంతి నరేష్ ,ప్రధాన కార్యదర్శి ఎర్ర ప్రసాద్ నేతృత్వంలో జర్నలిస్టులు ఎమ్మెల్యే, కలెక్టర్ రాజర్షి షాలను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు అతి తొందరలోనే అందజేస్తామన్నారు. నూతన ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయలన్నారు. జర్నలిస్టులు ముమ్మందు చేపట్టే కార్యక్రమాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ముమ్మందు ప్రెస్ క్లబ్‌కు తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఎమ్మెల్యే , కలెక్టర్‌లతో పాటు ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గంతో పాటు పెద్దఎత్తున జర్నలిస్టులు పాల్గొన్నారు.

మహిళలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయడమే లక్ష్యం

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

మహిళలను సంపూర్ణ ఆరోగ్యవంతులను చేయడమే లక్ష్యంగా జిల్లాలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా కేంద్రాల పనితీరు, నిర్వహణ బావుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. పూర్తిగా మహిళా సిబ్బందితో ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళా క్లినిక్‌కు మహిళలు తమ ఆరోగ్య సమస్యలు ధైర్యంగా తెలిపి వైద్య పరీక్షలు చేయించుకొనుటకు పెద్ద సంఖ్యలో వస్తున్నారన్నారు. మంగళవారం మనోహరాబాద్‌లో ఆరోగ్య మహిళా కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చందు నాయక్, ఆర్.డి.ఓ. శ్యాం ప్రకాష్ తదితరులంతా కలిసి ఆకస్మికంగా సందర్శించి ఇక్కడకు వస్తున్న మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి నివేదికలు ఇస్తున్నారా, రక్త నమూనాలు సేకరిస్తున్నారా, మందులు ఇస్తున్నారా, మహిళల నుంచి వివరాలు ఎలా సేకరించి యాప్‌లో నమోదు చేస్తున్నారు, రెఫర్ చేసిన వాటికి ఫాలో అప్ చేస్తున్నారా వంటి పలు విషయాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. 8 విభాగాలలో మహిళలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ జరిపి పూర్తి ఉచితంగా చికిత్స, మందులను అందిస్తున్నామని మహిళలకు సమాచారమందించేలా హెల్ప్ డెస్క్ ను వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. ఇట్టి ఆరోగ్య మహిళా కేంద్రాన్ని మహిళలు మరింత పెద్ద సంఖ్యలో సద్వినియోగం చేసుకునేలా ఆశావర్కర్లు, స్వయం సహాయక సంఘ సభ్యులు గ్రామాలలో విస్తృత అవగాహన కలిగించాలని అన్నారు. ఈ సందర్భంగా పోషన్ పక్వాన్ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన మిల్లట్స్ స్టాల్‌ను పరిశీలించి, ఇటువంటి అవగాహనా శిబిరాలు ప్రతి ప్రభుత్వ కార్యక్రమం జరిగే చోట ఏర్పాటు చేసి తృణధాన్యాలపై ప్రజలలో అవగాహన కలిగించాలన్నారు. అనంతరం రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనులను పరిశీలించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలో పనులు ఇంత మందకొడిగా సాగుచుండడం పట్ల కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాష్ట్రావతరణ దినోత్సవం నాటికి పూర్తయ్యేలా కార్మికులను అధిక సంఖ్యలో పెట్టి భవన పనుల నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో శ్యాం ప్రకాష్, తహశీల్దార్ బిక్షపతి, ఎంపిడిఓ యాదగిరి రెడ్డి, ఉమ్మడి మండలాల పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, రాష్ట్ర సర్పంచ్ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, పీఏసీఎస్ డైరెక్టర్ జావిద్, నాయకులు రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆదర్శ మున్సిపల్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్‌గౌడ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తూప్రాన్ మున్సిపల్‌ను పరిశుభ్రతలో జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దనున్నట్టు తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్‌లోని ఆరవ వార్డులోని ఆర్డీవో కార్యాలయం నుంచి మెయిన్ రోడ్డు వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ప్రజల సహకారంతో అన్ని రంగాల్లో ముందుండి పరిశుభ్ర మున్సిపల్‌గా తీర్చి దిద్దనున్నట్టు తెలిపారు. రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావ్ సహకారంతో మున్సిపల్ అభివృద్ధికి అనేక నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. మంత్రి హరీశ్‌రావ్ సహకారంతోనే మున్సిపల్ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే మున్సిపల్ అభివృద్ధికి రూ.22 కోట్లను మంజూరు చేయడంతోనే ప్రతి వార్డులలో అభివృద్ధి పనులు జరుగుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, నాయకులు పల్లెర్ల రవీందర్‌గుప్త, జమాల్‌పూర్ నర్సోజి, బైరం సత్యలింగం, జైపాల్‌నాయక్, శశిభూషన్‌రెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

అటవీ ప్రాంత స్థలాన్ని పరిశీలించిన డీఎఫ్ఓ



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట

మండల పరిధిలోని కే వెంకటాపూర్ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తున్న విషయాన్ని తెలుసుకొని మెదక్ జిల్లా అటవీ శాఖ అధికారి రవి ప్రసాద్ మంగళవారం కే వెంకటాపూర్ లోని అటవీ ప్రాంత స్థలాన్ని పరిశీలించారు. లేగ దూడ చనిపోయిన స్థలానికి చేరుకొని చిరుత పులి ఆనవాళ్ళ గురించి సిబ్బందితో పాటు వెళ్లి పరిశీలించారు. లేగ దూడ చనిపోయి నష్టపోయిన రైతుకు ప్రభుత్వం తరఫున నష్టపరిహారం ఇప్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కే వెంకటాపూర్ గ్రామస్తులు సాయంత్రం రాత్రి దాదాపు పది రోజుల వరకు అటవీ ప్రాంతంలో తిరగవద్దని సూచించారు. అనంతరం పెద్ద శంకరం పేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, చీలపల్లి ఉన్నత పాఠశాలలు, విజిట్ చేసి పదవ తరగతిలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట పేట ఫారెస్ట్ రేంజ్ అధికారి వికాస్, సిబ్బంది నర్సింలు, ప్రవీణ్, స్రవంతి ప్రధానోపాధ్యాయులు సుజాత వెంకటేశం, విట్టల్ నాయక్, ఎంఆర్‌సి సిబ్బంది, సంగమేశ్వర్ తదితరులు ఉన్నారు.

ఘనంగా ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవం

ప్రత్యేక పూజలు చేసిన మున్సిపల్ చైర్మన్ మురళీధర్



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని సునీత రెడ్డి కాలనీలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వార్షికోత్సవంలో భాగంగా మొదటిరోజు ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణం ఒగ్గు కళాకారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్, కౌన్సిలర్లు లతా రమేష్, లక్ష్మీ నాగేష్, బుచ్చేష్ యాదవ్, రాజేందర్, యాదగిరి, తదితరులు హాజరై ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం మహిళలు బోనాలను అందంగా తయారుచేసి ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. ఈ వార్షికోత్సవానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు మౌలిక వసతులు

జిల్లా విద్యాధికారి రాధా కిషన్.



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్:

పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు. మంగళవారం పెద్ద శంకరంపేటలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మెదక్ జిల్లాలో మొత్తం 69 సెంటర్లలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొత్తం జిల్లాలో పదివేల 700 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుకానున్నారని ఆయన వివరించారు. పరీక్ష కేంద్రాలు, చీఫ్ సూపరింటెండెంట్ కార్యాలయం, పాఠశాల ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు పరీక్షలకు సమయానికి హాజరయ్యేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట మండల విద్యాధికారి బుచ్చా నాయక్, పిజి హెచ్‌ఎంలు సుజాత, విట్టల్, రాజేశ్వరరావు, విజయ్ కుమార్, రామచంద్ర చారి, ఎం ఐ ఎస్ సి సంపత్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ బాలక్రిష్ణారెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ఏప్రిల్ 1న మనోహరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమేళన కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి సూచించారు. మంగళవారం మనోహరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమ ఏర్పాట్లను రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రతి నాయకులు, కార్యకర్తలు హజరుకావాలని సూచించారు. దేశంలోనే ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉన్నారని తెలిపారు. తిరిగి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కేసీఆర్‌ను తిరిగి మూడవ సారి లక్ష ఓట్ల మెజారిటీతో గెలుపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త పార్టీకోసం కష్టపడి పనిచేయాలని, పనిచేసే వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. తూప్రాన్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కావేరిగారి భగవాన్‌రెడ్డి, నాయకులు పంజా భిక్షపతి, పీఏసీఎస్ డైరెక్టర్ జావీద్‌పాషా, శంకర్‌యాదవ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అంటే బ్రోకర్ల పార్టీ

నియంత పాలన సాగిస్తున్న కేసీఆర్

మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్



నవతెలంగాణ-నర్సాపూర్

బీఆర్ఎస్ పార్టీ అంటే బ్రోకర్ల పార్టీ అని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ బీజేపీ రాష్ట్ర నాయకులు మురళీధర్ యాదవ్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అవినీతి పరులకు, అక్రమార్కులకు బీఆర్ఎస్ పార్టీ నిలయంగా మారిందని విమర్శించారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ క్యాబినెట్‌లో మహిళలకు రిజర్వేషన్ కల్పించకపోవడం దారుణమన్నారు. బంగారు తెలంగాణగా మారుస్తానన్న ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నియంత పాలన సాగిస్తున్నారని ఆయన మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ నాయకత్వంలో కాషాయ జెండా ఎగరవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బుచ్చేష్ యాదవ్, గోడ రాజేందర్ ,ఎరుకల యాదగిరి, నాయకులు చంద్రయ్య, మల్లేష్ మల్లేష్ యాదవ్ ,తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు పూర్తి సహకారం

జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా



నవ తెలంగాణ-నర్సాపూర్

మండల కేంద్రమైన శివంపేటలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు తను పూర్తి సహకారం అందిస్తానని జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తెలిపారు. మంగళవారం శివంపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మండల కేంద్రమైన శివంపేట ప్రధాన రహదారిపై ఏప్రిల్ 14న ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా రూ.50 వేల విరాళాన్ని నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్. వార్డు సభ్యులు పోచ గౌడ్, కొండల్, దళిత సంఘాల నాయకులు కుంట లింగం, బిక్షపతి, ప్రవీణ్, విక్రమ్, వంశీ తదితరులు ఉన్నారు.

విద్యుత్ ఘాతంతో గుడిసె దగ్ధం



నవతెలంగాణ- చేగుంట

విద్యుదాఘాతంతో పూరి గుడిసె దగ్ధమైన ఘటన మండల పరిధిలోని ఇబ్రహీంపూర్‌లో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన ఎర్ర స్వామి మంగళవారం ఉదయం రోజు లాగే పొలం పనులకు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లాడు. సమయం 11 గంటల ప్రాంతంలో పూరి గుడిసె నుంచి మొదట పొగలు వచ్చి, ఆ తరువాత ఒక్కసారిగా పెద్ద మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో పూరి గుడిసె పూర్తిగా దగ్ధమైంది. గుడిసెలో ఉన్న బట్టలు, రూ.లక్ష నగదు, రెండు తులాల బంగారం, ఆధార్ కార్డు, విలువైన డాక్యుమెంట్లతో పాటు నిత్యవసర వస్తువులు బూడదయ్యాయి. కట్టుబట్టలతో బాధిత కుటుంబం బజారు పడిందంటూ గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా లో రెండు ఫేసుల కరెంటు రావడంతోనే మంటలు చెలరేగి పూరి గుడిసె పూర్తిగా కాలి బూడిదయ్యిందంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థులు అంతా ట్యాంకర్ల ద్వారా నీటిని తీసుకువచ్చి మంటలను ఆర్పివేశారు. స్వామి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలంటూ గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.



గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

పట్టణ శివారులో రేగోడు వెళ్లే దారిలో పొట్టోళ్ల బాయిలో గుర్తుతెలియని యువకుడి మృతదేహం లభించినట్లు పెద్ద శంకరంపేట ఎస్సై బాలరాజు మంగళవారం సాయంత్రం తెలిపారు. దాదాపు 35 సంవత్సరాలు వయసు కలిగి ఉంటాడని పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే పేట ఎస్సై ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు పేట ఎస్సై బాలరాజు తెలిపారు.

ప్రమాదకరమైన బావులను పూడ్చాలి



నవతెలంగాణ-నిజాంపేట్

నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో గ్రామంలో అక్కడక్కడ వీధుల గుండా ప్రమాదకరమైన బావులు ఉన్నాయి. వీటివల్ల చిన్నపిల్లలకు, పెద్దలకు ప్రమాదకరంగా మారాయని గ్రామానికి సంబంధించిన ఎస్సీ కాలనీ వాసులు గ్రామ యువకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం నడిబొడ్డున పిల్లలు నిత్యం సంచరించే ప్రాంతాలలో ప్రమాదకరమైన బావులు ఉన్నాయని, గత వారం రోజుల క్రితం కురుస్తున్న వర్షాలకు నిండి ప్రమాదంగా మారడమే కాకుండా ఎప్పుడు ఏ అపాయం జరుగుతుందోనని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దానికి తోడు సాయంత్రం పూట దోమల బెడద, అదే విధంగా దుర్వాసన, అటుపక్క వెళ్లే పశువులు, జంతువులు కూడా ఆ పక్కన వెళ్లి ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని వారు వాపోయారు. ఇలాంటి ప్రమాదకరమైన బావులను వెంటనే పూడ్చాలని లేదా బావుల చుట్టూరా ఫెన్సింగ్ లాంటి కంచె నిర్మించాలని కోరారు. లేని పక్షంలో జరిగే ప్రమాదాలకు ప్రభుత్వ, పాలకవర్గాలే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. ఈ విషయంపై స్థానిక సర్పంచ్ పంగ కవితను వివరణ కోరగా ప్రమాదకరంగా ఉన్నది వాస్తవేనని ప్రభుత్వం నుంచి నిధులు వస్తే పూడ్చివేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దశరథం, శ్రీకాంత్, సంజీవ్, బైండ్ల రాజు, బోర్ర నర్సింలు, మహేష్ ,రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో తెలంగాణ మొదటి స్థానం



నవతెలంగాణ కొమురవెల్లి

భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో మొదటి స్థానం లో ఉందని, ఇదే తరహాలో దేశ మంతా అభివృద్ధి చెందాలని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. రూ.10.32 కోట్లతో కొమురవెల్లి పాత కమాన్ నుంచి మల్లన్న ఆలయం వరకు 5 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ పనులను మంగళవారం ప్రారంబించారు. కొమురవెల్లిలో పార్టీ మండల అధ్యక్షులు, ఆలయ చైర్మన్ గీస భిక్షపతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, 38 మందికి డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పట్టాలను తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ కోటిరెడ్డితో కలిసి పంపిణీ చేశారు. లబ్ధిదారులతో గృహ ప్రవేశం చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లాలని తెలిపారు. 517 మీటర్ల ఎత్తులో ఉన్న మల్లన్న సాగర్ కు గోదావరి నీటిని తీసుకువచ్చి కరువు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత సీఎం కే.సీ.అర్ దే అన్నారు. ఎంపీపీ తలారి కీర్తన, జడ్పిటిసి సిద్దప్ప, వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్ రెడ్డి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేశం, సర్పంచ్‌లు సార్ల లత, బోడుగాం పద్మ, సద్ది కృష్ణారెడ్డి, స్వామి గౌడ్. బిఆర్ఎస్ మండల నాయకుల్నుతలారి కిషన్, సార్ల కిష్టయ్య కృష్ణరెడ్డి, ముత్యం నర్సింల్ను గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ బత్తిని నర్సింలు నర్ర రఘువీరరెడ్డి పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై గర్భవతులకు అవగాహన



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

పెద్ద శంకరంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భవతులకు చిరుధాన్యాలు, పౌష్టికాహారంపై అంగన్వాడి ఉపాధ్యాయిని సరళ అవగాహన కల్పించారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి ఉపాధ్యాయిని సరళ మంగళవారం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి సారిక ఐసిడిఎస్ సూపర్వైజర్లు భాగ్యమ్మ పుష్పలత సమక్షంలో గర్భవతులకు అవగాహన కల్పించారు. చిరుధాన్యాల వాడటం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, పాత తరం మళ్లీ వచ్చిందన్నారు. మన పెద్దవారు చిరుధాన్యాలు తినడం వల్లనే ఎంతో ఆరోగ్యంగా ఉండేవారన్నారు. గర్భవతులు బాలింతలు సరైన పోషక ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం గర్భవతులకు బాలింతలకు పౌష్టిక ఆహారం అందజేస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు



నవతెలంగాణ-వెల్దుర్తి

పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో గర్భిణీ బాలింతలకు ఐసీడీఎస్ రామాయంపేట ప్రాజెక్టు ఆధ్వర్యంలో సూపర్వైజర్ వరలక్ష్మి పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. స్థానిక సర్పంచి భాగ్యలక్ష్మి అధ్యక్షతన ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ అధికారి శిరీష ఆధ్వర్యంలో చిరుధాన్యాలు, రాగులు, జొన్నలు, సజ్జలు, సామలు, పెసర్లు, మినుములు, సోయా ఆకుకూరలు, పండ్లపై అవగాహన కల్పించారు. గర్భిణీలు కిచిడి రాగి జావా వంటి వాటిని ఎక్కువ తీసుకొని రక్తహీనతకు గురికాకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఎప్పటికప్పుడు ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో అందించే పాలు గుడ్లు ఒక పూట భోజనం, అక్కడే భుజించి పండంటి బిడ్డకు జన్మనివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఏఎన్ఎంలు గర్భిణీ బాలింతలు పాల్గొన్నారు.



బాలికలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి



నవతెలంగాణ-జగదేవపూర్

మండలం పరిదిలోని ఇటిక్యాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిషోర్ బాలికల రక్తహీనత, చిరుధాన్యాల ప్రాముఖ్యత కార్యక్రమం మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్, సూపర్‌వైజర్ సునీత మాట్లాడుతూ చిరుధాన్యాల వల్ల శరీరానికి కావలసిన ప్రోటీన్స్ అందుతాయని రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. రానున్న రోజులలో ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలను తినాలని తెలియజేయడం జరిగింది. అనంతరం ఏఎన్ఎం దీవెన రక్తహీనత కలిగిన బాలికలకు విటమిన్ ఏ ఐరన్ టాబ్లెట్స్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రేణుక, అంగన్వాడీ టీచర్లు సీతాకుమారి, కవిత, మాధవి, సుజాత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి



నవతెలంగాణ-నంగునూరు

పదవ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని రాజ గోపాల్ పేట ఎస్సై ఎల్. రాజు గౌడ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అక్కెనపల్లి ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన చట్టాలపై అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో 10వ తరగతి తొలిమెట్టు లాంటిదని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తేవాలన్నారు. అదేవిధంగా విద్యార్థులు తెలిసి తెలవని వయస్సులో అనేక తప్పులు చేస్తున్నారన్నారు. అలా కాకుండా క్రమశిక్షణతో చదివి మంచి జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవీందర్ గౌడ్, రాజగోపాల్ పేట ఏఎస్సై కిషన్ పవర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రకోటపై బీఆర్ఎస్ జెండా ఎగరేయడం ఖాయం

- జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి



నవతెలంగాణ-మద్దూరు

ఎర్రకోటపై బీఆర్ఎస్ జెండా ఎగరేయడం ఖాయమని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని లద్నూర్ గ్రామంలో గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించి ప్రధాని పదవి చేపట్టి ఎర్రకోట పైన కెసిఆర్ జెండా ఎగరేయడం ఖాయమని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో చేస్తున్న సంక్షేమ పథకాలకు కేంద్ర ప్రభుత్వం ప్రశంస పత్రాలు ఇస్తూ రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇవ్వడం లేదని ఆయన అన్నారు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో బిఆర్ఎస్ జెండా ఎగురుతుందని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఊరికే ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వలేదని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం సీఎం కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి తెలంగాణ సాధించారని ఆయన తెలిపారు తెలంగాణ సాధించిన సీఎం కేసీఆర్ కు తెలంగాణ ప్రజలు రెండుసార్లు అధికారం కట్టబెట్టారని ఆయన తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తున్నారని పురాతన గ్రామపంచాయతీ భవనాలు తొలగించి ప్రతి గ్రామ పచాయతీకి నూతన భవనాలను నిర్మిస్తున్నాడని ఆయన అన్నారు లద్నూర్ గ్రామపంచాయతీ నిర్మాణానికి 20 లక్షలు నిధులు కేటాయించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపిపి బద్దిపడగ కృష్ణారెడ్డి,వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమ మల్లేశం,సర్పంచ్ జీడి కంటే సుదర్శన్,ఎంపిటిసి గుజ్జుక సమ్మయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి,ఉప సర్పంచ్ బెడద కుమారస్వామి,కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ కాసర్ల కనకరాజు,బిఆర్ఎస్ శాఖ అధ్యక్షుడు నంద శ్రీనివాస్,పి ఆర్ ఏ ఈ వినయ్ కుమార్ రెడ్డి,గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ మర్కుక్ ముఖ్య కార్యకర్తల సమావేశం

- హాజరు కానున్న ఎంపి కొత్త, ఇంచార్జి బోడపాడి వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలోని సామూహిక ఫంక్షన్ హల్‌లో బుధవారం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ ఎర్రవల్లిలో నిర్వహించే ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా మెదక్ ఎంపి, బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి, ఇంచార్జి మాజీ ఎమ్మెల్సీ బోడపాటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డిలు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజాప్రతినిధులు, సర్పంచులు,ఎంపీటీసిలు,బీఆర్ఎస్ కార్యకర్తలు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకోవాలి

- 33వ వార్డు కౌన్సిలర్ తస్లీమ్ బేగమ్



నవ తెలంగాణ - సిద్దిపేట

చిరుధాన్యాలతో కూడిన ఆహారం గర్భిణీ స్త్రీలు, బాలింతలు వినియోగించుకోవాలని 33వ వార్డు కౌన్సిలర్ తస్లీమ్ బేగమ్ అన్నారు. 33వ వార్డులోని అంగన్వాడి చార్వాదన్ 2 సెంటర్లో పోషన పక్షం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలతో ఆహారం తీసుకోవడం వలన న్యూట్రియన్స్ పెరుగుతా యని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు బలంగా ఉంటారని , పుట్టబోయే బిడ్డలు కూడా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ నర్మదాదేవి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

షర్మిల హౌస్ అరెస్ట్ తగదు

నవతెలంగాణ-నంగునూరు

వైయస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిలను ఇంటి నుంచి బయటకు రాకుండా హౌజ్ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ యం.డీ.ఇమ్రాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉస్మానియా ఆసుపత్రిలో రోగులు పడుతున్న బాధలను తెలుసుకోవడానికి సిద్దమవుతున్న తరుణంలో అడ్డుకున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీ నాయకు రాలిగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న పార్టీ వైయస్ ఆర్ తెలంగాణ పార్టే అని తెలియజేశారు. ప్రతి కార్యక్రమానికి అడ్డుకునేందుకు నోరు నొక్కి ప్రయత్నాలు చేయడం విడ్డురంగా ఉందని తెలియజేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను పాల్పడుతున్న ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని విషయాన్ని గ్రహించాలని సూచించారు.

సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న జెడ్పీటీసీ



నవతెలంగాణ-మద్దూరు

రాహుల్ గాంధీ లోకసభ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ మాజీ టీపీసీసీ అధ్యక్షుడు మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సత్యాగ్రహ దీక్షలో మద్దూరు జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర విజయవంతం కావడంతో ప్రధాని నరేంద్ర మోడీ ఓర్వలేక కక్షగట్టి రాహుల్ గాంధీ లోకసభ సభ్యత్వాన్ని రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. ఆదాని వ్యాపార లావాదేవీలలో ప్రధాని మోడీ అమిషాలు భాగస్వాములను వాటిని రాహుల్ గాంధీ పార్లమెంట్ సాక్షిగా బయట పెట్టడంతో మోడీ, అమిషాలు జీర్ణించుకోలేదని ఆయన అన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన అన్నారు. రానున్న రోజులలో రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ కౌన్సిలర్ ముస్త్యాల తారా యాదగిరి లింగాపూర్ ఉపసర్పంచ్ జెల్లా స్వరూప శ్రీనివాస్ నాయకులు కొలుపుల యాదగిరి పుల్లూరి రాజు బియ్య సంపత్ తదితరులు పాల్గొన్నారు

అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచాలి


- అడిషనల్ కలెక్టర్ ముజామిల్ ఖాన్



నవతెలంగాణ -హుస్నాబాద్ రూరల్

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రాథమిక స్థాయి విద్యార్థులకు తొలిమెట్టులో బోధించే అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచాలని అడిషనల్ కలెక్టర్ ముజామిల్ ఖాన్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హుస్నాబాద్ డివిజన్ లో ఉన్న ఏడు మండల నోడల్ ఆఫీసర్స్ , క్లస్టర్ నోడెల్ ఆఫీసర్ లతో అడిషనల్ కలెక్టర్ ముజమిల్‌ఖాన్, ట్రైని కలెక్టర్ ఫైజల్ అహ్మద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆగస్టులో ప్రారంభమైన తొలి మెట్టు కార్యక్రమం ఎంత ప్రగతి సాధించిందనే అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ బేతి భాస్కర్ ,హుస్నాబాద్ మండల విద్యాధికారి దేశిరెడ్డి, అక్కన్నపేట మండల విద్యాధికారి నర్సింహారెడ్డి, కోహెడ మండల విద్యాధికారి పావని, హుస్నాబాద్, అక్కన్నపేట్ సి ఆర్ పి లు, హుస్నాబాద్ మండల వనరుల సిబ్బంది పాల్గొన్నారు.

కూరగాయల వారసంత వేలం రూ.4.05 లక్షలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే పశువుల, కూరగాయల వారసంతల నిర్వహణకు మంగళవారం గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద ఎంపీఓ విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. కూరగాయల సంత నిర్వహణకు రూ.4.05 లక్షల ఆదాయం సమకూరగా నిర్దేశించిన వేలం పాట రాకపోవడంతో పశువుల సంత వేలం పాట వాయిదా వేసి బుధవారం నిర్వహించనున్నట్టు ఎంపీఓ తెలిపారు. సర్పంచ్ ద్యావనపల్లి మంజుల,వార్డ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ప్రణీత్ రెడ్డి, రమేశ్, గ్రామస్తులు హజరయ్యారు.

విద్యుత్ షాక్ తో నాగటి ఎద్దు మృతి



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండలంలోని చిన్నకిష్టాపూర్ గ్రామానికి చెందిన బైరి ఐలయ్య కు చెందిన ఎద్దు మంగళవారం నాడు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందింది. వ్యవసాయ పొలలా వద్ద గల ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గడ్డి మెచ్చు కుంటు వెళ్లి వైరుకు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దు విలువ సుమారుగా 80,000/-వేల ఉంటుంది అని గ్రామస్తులు తెలిపారు. రైతుకు న్యాయం చేయాలని ప్రభుత్వం తరుపున ఆదుకోవాలని కోరుతున్నారు.

వరిలో సస్యరక్షణ చేపట్టాలి

- ఉధృతమవుతున్న అగ్గితెగులు ఇతర సమస్యలు నివారణ చర్యలు తీసుకోవాలి
- మర్కుక్ మండల వ్యవసాయాధికారి నాగేందర్ రెడ్డి



నవతెలంగాణ- మర్కుక్

ప్రస్తుతం యాసంగిలో సాగు చేసిన వరి వంటలో అగ్గి తెగులు, కాండం కుళ్ళు తెగులు కాండం తొలిచే పురుగు ఆశిస్తున్నాయని వాటి నివారణకు రైతులు శ్రద్ధ వహించాలని మర్కుక్ మండల వ్యవసాయాధికారి డాక్టర్ .టి.నాగేందర్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన 'నవతెలంగాణ'తో ఆయన మాట్లాడుతూ వరి పంట ఎక్కువగా చిరుపొట్ట దశ నుంచి గింజ గట్టిపడే దశలో ఉందని, రైతులు, వ్యవసాయ శాఖ, ఎరువాక కేంద్రాలు కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా అందుతున్న సమాచారం మేరకు వరి వంటలో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇటీవల కురిసిన వడగండ్ల వానలకు ముఖ్యంగా పూత దశ నుండి గింజ పాలు పోసుకునే దశలో ఉన్న వరి పైర్లలో గింజ నల్ల మచ్చ తెగులు ఆశించే అవకాశం ఉందన్నారు. ఈ దశలో వర్షాలు తగ్గిన తర్వాత తెగుళ్ళ మందులు పిచికారి చేయాలన్నారు. ఈ సమయంలో అగ్గి తెగులు, గింజ నల్లమచ్చ తెగులు నివారణకు ట్రైఫ్లాక్సీ స్ట్రోబిన్ తెలుకొనజోల్ 80 గ్రా. లేదా అజాక్సీస్ట్రోబిన్ డైఫెన్ కొనజోల్ 200 మి.లీ. ఒక ఎకరానికి పిచికారి చేయాలన్నారు. పిలకదశలో ఉన్న వరి పైర్లకు పైపాటుగా యూరియా 25-30 కిలోలు రెండవ దఫాగా ఎరువును వేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రజనీకాంత్, విష్ణు, తదితరులున్నారు.

నేడు నంగునూరులో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

- హాజరు కానున్న మంత్రి, జిల్లా ఇంచార్జి



నవతెలంగాణ-నంగునూరు

రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లాలోని మొట్టమొదటిగా నంగునూరు మండల బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం బుధవారం ఉదయం 10 గంటలకు నంగునూరు నల్లపోచమ్మ ఆలయం ఆవరణలో జరుగుతుందని బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫామ్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డిలు తెలిపారు. నంగునూరు సాయి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేసేందుకు సోమవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నేడు జరిగే సమావేశానికి మంత్రి తన్నీరు హరీష్ రావు, ఆత్మీయ సమ్మేళనం జిల్లా ఇంచార్జి, మాజీ ఎమ్మెల్సీ బి.వెంకటేశ్వర్‌లు తదితరులు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వేముల వెంకట్ రెడ్డి, సంగు పురేందర్, సర్పంచ్‌లు దశమంతా రెడ్డి, బిక్షపతి నాయక్, ఎంపీటీసీ బెదురు తిరుపతి, శనిగరం బాబు, బీఆర్ఎస్ నాయకులు దువ్వల మల్లయ్య, రంగు రాజు గౌడ్, తిప్పని నాగేందర్, వేణు చక్రవర్తి, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, చెలికాని మల్లేశం, సిద్దులు గౌడ్ బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

లైసెన్సులేని కంపెనీల విత్తనాలను విక్రయించవద్దు

- గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్.



నవతెలంగాణ-రాయపోల్

ఫర్టిలైజర్ యజమానులు డీలర్లు అందరూ లైసెన్స్ కలిగిన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను మాత్రమే రైతులకు విక్రయించాలని గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రం రైతు వేదికలో ఫర్టిలైజర్ డీలర్లు, యజమానులతో విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు విక్రయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని ఫర్టిలైజర్ డీలర్లు, యజమానులు లైసెన్స్ కలిగిన కంపెనీల విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు మాత్రమే రైతులకు విక్రయించాలన్నారు. షాప్‌లలో లైసెన్స్ కాపీలను రైతులకు అందుబాటులో ప్రదర్శించాలన్నారు. స్టాక్ రిజిస్టర్ రెగ్యులర్‌గా రాసి రోజువారి నిల్వలు సరిచూసుకోవాలన్నారు. బిల్ బుక్ యందు రసీదులో తప్పనిసరిగా రైతు సంతకం తీసుకోవాలన్నారు. ప్రతి డీలర్ షాపు యందు విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు వేరువేరుగా నిల్వ చేసుకోవాలన్నారు. గడువు ముగిసిన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను విక్రయించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. షాప్ యందు నిల్వలు, ధరల పట్టికను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను విక్రయించాలని నిబంధనలకు అతిక్రమించి విక్రయాలు జరిపితే అట్టి డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏవో నాగరాజు, ఏఈఓ ప్రశాంత్, ఫర్టిలైజర్ డీలర్లు, యజమాను తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల గుండె చప్పుడు సిఎం కేసీఆర్

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ- గజ్వేల్

పేద ప్రజల గుండెచప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ వింటున్నారని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గజ్వేల్ మండలం లోని అహ్మదీపూర్ గ్రామంలో సీఎం సహాయ నిది ద్వారా మంజూరు అయిన చెక్కులను ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్ రావు సహకారంతో లబ్ధిదారులకు మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన 9 సంవత్సరాలు ప్రతి పేదవానికి ఆపదకు ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వమని ఆయన అన్నారు. అనారోగ్యం బారిన పడి ఆర్థికంగా నష్టపోయిన కుటుంబాలకు ఆదుకునేందుకు సీఎం సహాయ నిధి ఉన్నంత వరకు ఎంతో సహాయపడుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు కేవలం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. దంటే కేసీఆర్ ఘనత ఎల్లలు దాటిందన్నారు. ప్రజా సంక్షేమం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని ప్రత్యేక బడ్జెట్ తో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే గ్రామానికి చెందిన .క్యామిడ్రి రాజయ్యరూ. 42500, చాకలి ముత్యాలకు, రూ.32500ల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ ఆనందం, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో ఆప్షన్ అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్, నాయకులు బుచ్చిరెడ్డి, కిష్టారెడ్డి, బాలయ్య, సంజీవ రెడ్డి, భూపతి తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

- ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్.



నవతెలంగాణ-రాయపోల్

గర్భిణీ, బాలింత మహిళల సంపూర్ణ ఆరోగ్యానికి చిరుధాన్యాలు ఎంతో మేలని, సమతుల పౌష్టికాహారం తీసుకుంటే పండంటి బిడ్డకు జన్మనిస్తారని ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రాయపోల్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రాలలో చిరుధాన్యాలపై గర్భిణీ, బాలింత మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మామూలు మహిళల కంటే గర్భిణీ, బాలింత మహిళలకు సమతుల పౌష్టికాహారం అవసరమని అందుకోసమే ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో పాలు, గుడ్లు, మాంసాకృతులు, చిరుధాన్యాలు, ఆకుకూరలు, పప్పు వంటి సమతుల పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా వైద్యుల సూచన మేరకు అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీ మహిళలు తీసుకున్నట్లయితే పండంటి బిడ్డకు జన్మనిస్తారన్నారు. అలాగే ఐదు సంవత్సరాలలోపు చిన్నారులు, బాలింతలు కూడా ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారాన్ని అందిస్తూ జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, కావున అంగన్వాడి కేంద్రాలను గర్భిణీ, బాలింత మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రంగమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ దేబోర రాణి, పంచాయతీ కార్యదర్శి పరమేష్, టీచర్లు అలివేలు మంగ, కవిత, గర్భిణీ,బాలింత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి కండ్లు ఎంతో ముఖ్యం

- వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

ప్రతి ఒక్కరికి కండ్లు ఎంతో ముఖ్యమని ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కాన్గల్ గ్రామంలో సర్పంచ్ ప్రేమల చంద్రారెడ్డి, ఏఎంసి చైర్మన్ దోమల కొమురయ్యతో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో కంటివెలుగు కార్యక్రమం పలు రాష్ట్రాలకు కూడా రోల్ మోడల్ అని పేర్కొన్నారు. సర్పం చ్ ప్రేమల చంద్ర రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమలు కొమురయ్య, వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జిడిపల్లి రాంరెడ్డి, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు సిరినేని గోవర్ధన్ రెడ్డి, సర్పంచులు బొడ్డు నర్సింలు యాదవ్, వార్డు సభ్యులు బ్రహ్మ నంద రెడ్డి, షఫియోద్దీన్, నారగౌడ్ నాయకులు మల్లే శం, వైకుంఠం, లక్ష్మారెడ్డి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు తెలుగుదేశం



నవతెలంగాణ-రాయపోల్

తెలుగుదేశం పార్టీ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకు ప్రచారం చేస్తూ కరపత్రాలు పంపిణీ చేయడం జరుగుతుందని సిద్దిపేట జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు కూరాకుల మహేష్ అన్నారు. మంగళవారం రాయపోల్ మండలంలోని సయ్యద్ నగర్, రామారం, గొల్లపల్లి, ఉదయపూర్ గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి 40 సంవత్సరాలు పూర్తవుతుందని, ఈ సందర్భంగా 40 సంవత్సరాలలో తెలుగుదేశం పార్టీ ప్రస్థానాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను మళ్లీ ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దింది చంద్రబాబు నాయుడేనన్నారు. కానీ కేసీఆర్ ముఖ్యమంత్రి కాగానే హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ అధ్యక్షులు పులిగారి రమేష్ గౌడ్, మెదక్ పార్లమెంట్ అధికార ప్రతినిధి రాములు, భుంపల్లి అధ్యక్షులు లింగం, దుబ్బాక అధ్యక్షులు శంకర్ గౌడ్, నాయకులు మహేష్, లక్ష్మన్, నర్సింలు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్‌సీ ప్రక్షాళన చేయాలని ఆర్‌డీఓకు వినతి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పరీక్షల పత్రాల లీకేజీకి కారణమైన టీఎస్‌పీఎస్‌సీని ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేస్తూ బహుజన సమాజ్ పార్టీ నాయకులు మంగళవారం ఆర్‌డీఓ కార్యాలయంలో సెక్షన్ అధికారికి వినతి పత్రం అందజేశారు. గ్రూప్ వన్ ఫిలిమ్స్ ఇతర పోటీ పరీక్షల పత్రాలు లీకేజ్ చేసిన వారిని చట్ట పరంగా శిక్షించాలన్నారు. టి ఎస్ పి ఎస్ సి చైర్మన్ జనార్దన్ రెడ్డిని తొలగించి సిబిఐతో పూర్తిస్థాయిలో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ విద్యార్థులకు ప్రభుత్వం తరపున ప్రతి ఒక్కరికి లక్ష రూపాయల నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కమిటీని పూర్తిగా రద్దు చేసేంతవరకు బహుజన సమాజ్ పార్టీ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి ఎనగందుల శంకర్, నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రాజు, హుస్నాబాద్ మండల ఉపాధ్యక్షుడు రుద్రారపు శరత్, బాబు, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిది లోని వర్ధరాజ్ పూర్ గ్రామంలో స్వస్తిశ్రీ శోభకృత్ నామ సం.ర చైత్ర శు నవమి (తేది. 30-03-2023 గురువారం) శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వహకులు మాలతి-గోపాలక్రిష్ణలు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని వర్ధరాజ్ పూర్ లోని శ్రీ వీరాంజనేయ ఆలయములో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవము పత్రికను పుర ప్రముఖులతో కలసి ఆవిష్కరించారు. కావున భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి మంగళ హారతులు, ఓడిబియ్యం సమర్పించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పాల ప్రవీణ్, నాయకులు అంతని నర్సింలు, బాపు రాజు, అభిలాష్, రాజు ,రంగారెడ్డి ,మాడమైన కిష్టయ్య,గ్రామస్థులు, తదితరులున్నారు


వడ్డీ లేని రుణ పత్రాల పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో మంగళవారం 40 డ్వాక్రా గ్రూపులకు 9లక్షల 94 వేలు918 రూపాయలు వడ్డీ లేని రుణాల పత్రాలను మహిళలకు అందించారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బందు సమితి అధ్యక్షుడు బద్దిపడగ కిష్టారెడ్డి,సర్పంచ్ శ్రీమంతుల వెంకటేశం, ఎంపీటీసీ బెదురు తిరుపతి, మాజీ సర్పంచ్ శ్రీమంతుల విజయలక్ష్మి, సీసీ సాయిలు, సీఏలు దేవిక, మహిళా గ్రూపుల అధ్యక్షురాలు, సభ్యులు పాల్గొన్నారు

5
నవతెలంగాణ
సంగారెడ్డి
బుధవారం 29 మార్చి 2023



సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతిని అధికారికంగా జరపాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతిని అధికారికంగా జరపాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శరత్ అధ్యక్షతన మహనీయుల జయంతి ఉత్సవాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఏప్రిల్ రెండో తేదీన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి ఉన్నందున ప్రభుత్వం గతంలో అధికారికంగా నిర్వహిస్తామని జీవో జారీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. కాబట్టి ఆయన యొక్క వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని కలెక్టర్ ని కోరారు. దీనికి స్పందిస్తూ కలెక్టర్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తప్పకుండా నిర్వహిస్తామన్నారు.

జయరాజును పరామర్శించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

నవతెలంగాణ-సంగారెడ్డి



సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజ్ కుటుంబాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మంగళవారం పరామర్శించారు. జయరాజు కుమారుడు ప్రశాంత్ రోడ్డు ప్రమాదంలో మరణించిన సమాచారం తెలుసుకొని.. సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో జయరాజ్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రశాంత్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చుక్కా రాములు, ఏ.మాణిక్యం సంగారెడ్డి, సిద్దిపేట్ సీపీఐ జిల్లా కార్యదర్శులు సయ్యద్ జలాలుద్దీన్, మంద పవన్, సీపీఐ నాయకులు ప్రకాష్ రావు, మహబూబ్ ఖాన్, రహమాన్ తదితరులు పాల్గొన్నారు.



వడగండ్లతో దెబ్బతిన్న పంటల పరిశీలన

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్, మిర్జాపూర్(బి) గ్రామాల్లో ఇటీవలే కురిసిన వడగండ్ల వర్షాలకు దెబ్బతిన్న పంటలను గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి సనీత్‌రెడ్డి రైతులతో కలిసి మంగళవారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఎన్ని ఎకరాలు వేశారు.. ఎంత నష్టం జరిగిందని ఆరా తీశారు. రైతుల నుండి పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ ను తీసుకున్నారు. ఈ నివేదికలను పై అధికారులకు పంపిస్తామన్నారు.



మిర్జాపూర్(బి)లో కంటివెలుగు ప్రారంభం

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని మిర్జాపూర్(బి) గ్రామంలో సర్పంచ్ ఏ.నిర్మలా జగన్నాథ్‌రెడ్డి ఎంపీటీసీ జ్యోతి అశోక్‌రెడ్డితో కలిసి కంటివెలుగు కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో అంధత్వ నిర్మూలన కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కాబట్టి 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హద్నూర్ పీఏసీఎస్ చైర్మెన్ జగన్నాథ్ రెడ్డి, కార్యదర్శి గాయత్రి, కంటి వెలుగు డాక్టర్లు శ్రీదేవి, వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు ఉన్నారు.

పదో తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

నవతెలంగాణ-న్యాల్‌కల్

వచ్చేనెల 3వ తేదీ నుంచి 12 వరకు జరిగే పదో తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్టు మండల విద్యాధికారి మారుతి రాథోడ్ తెలిపారు. మండలంలోని మెటల్‌కుంట, న్యాల్‌కల్, హద్నూర్ పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి అయ్యాయన్నారు. ఈనెల 31 లోపు అన్ని ప్రభుత్వ పాఠశాలల వారీగా 393 విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరుగుతాయన్నారు.



గ్రామాభివృద్ధే మా ధ్యేయం

నవతెలంగాణ-పుల్కల్

సింగూరు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమని ఆ గ్రామ సర్పంచ్ రాజా గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చేందుకు అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, జడ్పీ చైర్పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి సహాయ సహకారాలతో గ్రామంలో ఇటీవలే నూతన మురికి కాలువలు, పలు వీధులలో సిసి రోడ్లు నిర్మించామన్నారు. తాము చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకే కొందరు నాయకులు తమపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. తమపై ఏదో రకంగా నిందలు వేయాలనే ఉద్దేశంతో తాము కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లినట్లు పత్రికల్లో రాయించడం సరికాద న్నారు. ఇప్పటికైనా ఒకరిపై ఆరోపణలు చేయడం మానుకొని గ్రామ అభివృద్ధి కోసం సహకరించాలన్నారు.



అంగన్వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు

నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని చర్ల గోపులారం అంగన్వాడి కేంద్రంలో జరిగిన పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు సీమంతాలు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ అనసూయ రత్నమాల మాట్లాడుతూ.. వేడుకలకు హాజరైన గ్రామస్తులకు పోషకాహారం గురించి మరియు చిరుధాన్యాల ప్రాముఖ్యతను వివరించారు.

పట్టుదలతో చదివి.. గమ్యం చేరాలి

నవతెలంగాణ-కంగ్టి

విద్యార్తులు పట్టుదలతో చదివి.. తాము నిర్దేశించుకున్న గమ్యాన్ని చేరుకోవాలని స్థానిక సర్పంచ్ కాడె నర్సమ్మ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పట్టుదల ఉంటే సాధించనిది ఏదీ లేదన్నారు. విద్యార్థులు గురువులను గౌరవించి.. శ్రద్ధగా చదువుకుని ఉన్నతశిఖరాలను అధిరోహించాలన్నారు. అందరూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువుపై మక్కువ పెంచుకోవాలన్నారు. ప్రభుత్వం చదువు కోసం అనేక రకాలుగా నిధులు ఖర్చుపెడుతున్నదని.. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న అనేకమంది విద్యార్థులు ఉన్నతపదవుల్లో ఉన్నారన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, సంతోశ్ పాటిల్,ముకుంద్ తాండా సర్పంచ్, సురేఖ వెంకట్, పాఠశాల హెచ్ యం.విఠల్‌నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గులాబీ దండుకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-జిన్నారం



గడ్డపోతారం పులిగిల్ల ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం విజయవంతం చేసినందుకు జిన్నారం మండల సీనియర్ బీఆర్ఎస్ నేత, గడ్డపోతారం సర్పంచ్ పులిగిల్ల ప్రకాశం చారి గులాబీ దండుకు కృతజ్ఞతలు తెలి పా రు. పటాన్చెరు నియోజకవర్గ శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతి థిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో జిన్నారం మండల గులాబీ సైన్యం హుషారు గా తమ తమ గ్రామాల నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హాజరై ఆత్మీయ సమ్మేళనాన్ని దిగ్విజయం చేసినందుకు ప్రకాశంచారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కంది మైనార్టీ హాస్టల్ నుంచి విద్యార్థి మిస్సింగ్



నవతెలంగాణ-కంది

మండలంలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ నుంచి ఓ విద్యార్థి తప్పిపోయాడు. కోహిర్ మండలంలోని కవేలి గ్రామానికి చెందిన సవూద్ ఇబ్రహీం ఈనెల 27న స్కూల్ ఆవరణలోంచి తప్పిపోయినట్టు ప్రిన్సిపాల్ ఉష శ్రీ మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. విద్యార్థి గురించి ఎవ్వరికైనా ఆచూకీ తెలిస్తే సీఐ 8712656719, ఎస్ఐ 8712656746, పోలీస్ స్టేషన్ నెంబర్ 8919785080 లకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

కిషన్‌నాయక్‌తాండాలో సీసీరోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-కల్హేర్

సిర్గాపూర్ మండలంలోని కిషన్‌నాయక్‌తాండా గ్రామంలో ఎంఎన్ఆర్ఈజీఎస్ గ్రామీణ ఉపాధి హామీ కింద రూ.5 లక్షలు, ఎస్డీఎఫ్ రూ.20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించబోయే సీసీరోడ్డు పనులకు ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతులు సక్రమంగా లేక రోడ్లన్ని బురదమయంగా మారుతు న్నాయన్నారు. మెరుగైన రోడ్లు నిర్మించి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. గ్రామాల్లో డ్రయినేజీ వ్యవస్థ బాగుండాలని ప్రతీ గ్రామానికి మురికి కాలువలు, సీసీరోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు వంటి పథకాలతో గ్రామాల రూపురేఖలే మారిపోయాయన్నారు. అనంతరం సిర్గాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమంలో పాల్గొన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు చిన్నపిల్లలకు మెనూ టైం టేబుల్ ప్రకారం ఆహార పదార్థాలను అందించాలన్నారు. అనంతరం అంగన్వాడి సూపర్వైజర్ మాధవి ఆధ్వర్యంలో ఓ శాఖ చిరుధాన్యాలతో కూడిన అన్నప్రాసన కార్యక్రమానికి హాజరైన చిన్నపిల్లలకు అన్నప్రాసన చేపట్టారు. తదనంతరం అదే మండలంలోని టోల్యానాయక్‌తాండాలో నూతనంగా నిర్మించబోయే సేవాలాల్ మహారాజ్ భవాని మాత ఆలయ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పనులు ప్రారంభించారు. అనంతరం తాండావాసులు ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ జార మహిపాల్ రెడ్డి, జెడ్పీటీసీ రాఘవ రెడ్డి.వైస్ ఎంపీపీ పరియక్ బాయి మాధవ రావు.మండల పార్టీ అధ్యక్షులు సంజీవ పాటిల్. సర్పంచ్ స్వప్న, సీడీపీ ఎంపీటీసీ పీరప్ప, సీడీపీఓ సుజాత, సూపర్వైజర్ చంద్రకళ, పోషణ అభియాన్ సమన్వయకర్త నివర్తి, ఎంపీటీసీ పుండ్లిక్, సర్పంచ్ జగు, ఉపసర్పంచ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్



విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించకుండా.. కులం పేరుతో విద్యార్థులను దూషిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్న గురుకుల ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ కేవీపీఎస్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ సతీష్‌కి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లబెల్లి రమేష్, కేవీపీఎస్ జిల్లా ఉపా ధ్యక్షులు కొటారి నర్సింలు మాట్లాడుతూ... నారాయణఖేడ్ జూకల్ శివారులో గల ఎస్సీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, వార్డెన్ మెనూ పాటించడం లేదన్నారు. అలాగే ఉడికీఉడకని అన్నం, కూరలు పెడుతున్నారని ఆరోపించారు. చికెన్ ఒక విద్యార్థికి 100 గ్రాములు అంటే.. గురుకుల పాఠశాల విద్యార్థులకు మొత్తంగా 70 నుంచి 80 కిలోల వరకూ పెట్టాల్సి ఉన్నప్పటికీ.. కేవలం 30 నుంచి 40 కిలోలు మాత్రమే పెడుతున్నారన్నారు. అంతేకాకుండా వంటకు గ్యాస్ వాడకుండా కట్టెలు వాడుతూ.. గ్యాస్ డబ్బులు జేబులో వేసుకుంటున్నారన్నారు. అలాగే కంప్యూటర్ క్లాసులు అర్థమయ్యే రీతిలో చెప్పాలని విద్యార్థులు కోరితే 'మీకు ఈ క్లాసులో చెప్పడమే ఎక్కువ.. మీ కులం ఎంతనో గుణం అంతా' అని కులం పేరుతో హేళనగా మాట్లాడారని మండిపడ్డారు. తల్లిదండ్రులు ఆదివారం తమ పిల్లల్ని చూడడానికి వస్తే అసహనం కోల్పోయి అసభ్యకరంగా మాట్లాడుతున్నారన్నారు. పాఠశాలలో కనీస సౌకర్యాలు కరువయ్యాయన్నారు. ఇంటర్ విద్యార్థులను బస్సులో పరీక్షా కేంద్రాలకు తరలించాల్సి ఉన్నప్పటికీ.. సామగ్రి మోసే రెండు బొలెరో వాహనాల్లో తరలించారన్నారు. ఇది అన్ని వార్తా పేపర్లలో వచ్చినప్పటికీ.. ఆర్సీఓగానీ, తహసీల్దార్ గానీ, ఆర్డీఓ, అధికారులు గానీ పాఠశాలను సందర్శించలేదన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు వెంటనే హాస్టల్‌ను సందర్శించి ప్రిన్సిపాల్‌ని, ఇంగ్లీష్ టీచర్‌ని సస్పెం డ్ చేయాలన్నారు. లేనియెడల ఇతర సంఘాలను కలుపు కొని జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామన్నారు. నాయకులు బసవంరాజ్, రాజేష్, సంజీవరావు, నాగేష్ అనిల్ ఉన్నారు.

నాసిరకంగా సీసీరోడ్లు

- చీపురుతో ఊడిస్తేనే కంకర తేలుతున్న వైనం
- ప్రారంభించిన 20 రోజులకే అధ్వానంగా రోడ్లు



నవతెలంగాణ-కొండాపూర్

కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణా లోపంతో అభివృద్ధి పనులు నాసిరకంగా సాగుతున్నాయి. మండలంలోని మనసంపల్లిలో ఇటీవలే వేసిన సీసీరోడ్లే ఇందుకు నిదర్శనం. రోడ్లు వేసి కనీసం 20 రోజులు కూడా కాకమునుపే అధ్వానంగా తయారయ్యాయని స్థానికులు మండిపడుతున్నారు. చీపురుతో ఊడిస్తేనే రోడ్డుపై కంకర తేలుతున్నదని.. దీన్నిబట్టి ఆ రోడ్డును ఎంత నాణ్యంగా వేశారో అర్థమవుతున్నదని ఎద్దేవా చేస్తున్నారు. మండలంలోని మనసనంపల్లి గ్రామంలో అభివృద్ధి పనుల కోసం ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.10 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో గ్రామంలో సీసీ రోడ్లు ప్రారంభించారు. అయితే ఈ పనుల్లో 50 శాతం ఇసుక వాడాల్సి ఉండగా.. 80శాతం డస్ట్‌ని వాడుతూ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా రోడ్డును వేస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతకాకుండా రోడ్డు మందం 6 ఇంచులు వేయాల్సి ఉండగా మధ్యలో 3 ఇంచుల మాత్రం వేస్తున్నారని, చివ రులకు 4 వేస్తున్నారన్నారు. ఆ వేసిన రోడ్డుకు వాటర్ క్యూరి ంగ్ కూడా చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్, అధికారులు కుమ్మక్కై సిసి రోడ్ల నిబంధనలు, నాణ్యతలను తుంగలో తొక్కుతున్నారని విమర్శిస్తున్నారు. నాసిరకంగా వేసిన ఈ రోడ్ల స్థానంలో మరోమారు నాణ్యంగా రోడ్లు వేయాలని.. ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకుపోతామని పలువురు గ్రామస్తులు చెప్పారు.

ఇండ్లపై నుంచే విద్యుత్ తీగలు..

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ పట్టణంలోని అల్లిపూర్ రైల్వే లైన్ పక్కన గల కాలనీవాసుల ఇండ్లపై నుంచే విద్యుత్ తీగలు వెళ్తుండడంతో.. ఎప్పుడు ప్రమాదం సంభవిస్తుందోనని కాలనీ వాసులు బిక్కుబిక్కుమంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం రైల్వే పనుల మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ తీగలను రైల్వే అధికారులు మార్చారు. ఈ క్రమంలో ఆ విద్యుత్ తీగలు అక్కడ ఉన్న ఇండ్లపై నుంచి, కల్యాణ మండపం పై నుంచి వెళ్తున్నాయి. కాగా ఇటీవలే కురిసిన వర్షానికి విద్యుత్ వైర్లు తెగి కల్యాణ మండపంలో పడ్డాయి. దీంతో ఒక్కసారిగా అక్కడ మంటలు కూడా చెలరేగాయి. ఆ సమయంలో మండపంలో ఎలాంటి శుభకార్యాలు జరగకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. ఒకవేళ ఆ విద్యుత్ వైర్లు తెగి.. తమపై ఇంటిపై పడితే పెద్ద ప్రమాదమే జరుగుతుందని కాలనీవాసులు భయాందోలన చెందు తున్నారు. వెంటనే అధికారులు స్పందించి.. వైర్లను తమ ఇంటిపై నుంచి పక్కకు మార్చాలని కోరుతున్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా జహీరాబాద్ పట్టణంలో చినుకు పడితే చాలు కరెంటు కట్ అవుతున్నది. మూడ్రోజులు కురిసిన వర్షాలకు గంటల తరబడి విద్యుత్ సంఘరా నిలిపి వేయడంతో పట్టణవాసులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు.

వెంకటపూర్‌లో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-సదాశివపేట

మండల పరిధిలోని వెంకటపూర్ గ్రామంలో మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ జి.బాలమని అధ్యక్షతన ఎంపీపీ తోట యాదమ్మ కృష్ణయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ శంకర్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శికు ఆప్షన్ మెంబర్లు, చింత సాయి నాథ్, మండల అధ్యక్షులు కంబాలపల్లి ఆంజనేయులు, పిఎ సిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు సుధాకర్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో టీకేఆర్ఎస్ విజయం

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో మంగళవారం నిర్వహించిన యూనియన్ ఎలక్షన్స్‌లో టీకేఆర్ఎస్ నాయకుడు విజయం సాధించారు. మొత్తం 1687 ఓట్లకు గాను 1676 ఓట్లు పోల్ అవ్వగా.. బీఆర్ఎస్ బలపర్చిన యూనియన్ టికేఆర్ఎస్ నాయకుడు హగ్గెల్లి రాము లు 691 ఓట్లతో గెలుపొందాడు. జగ్గారెడ్డి బలపర్చిన కెపి ఎస్ యూనియన్‌కు 413, సీఐటీయూ యూనియన్‌కు 298, బీజేపీ బలపరచిన బీఎంఎస్‌కు 274 ఓట్లు పోలయ్యాయి. 278ఓట్ల మెజారిటీతో రాములు విజయం సాధించారు. అనంతరం కార్మికులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

బీజేపీ కబంధ హస్తాల నుంచి దేశానికి విముక్తి కలిగించాలి

- పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సురేష్ షెట్కర్



నవతెలంగాణ-నారాయణఖేడ్

మతోన్మాద బీజేపీ కబంధ హస్తాల నుంచి దేశానికి విముక్తి కల్పించాలని పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సురేష్ షెట్కార్ పిలుపునిచ్చారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ ఖేడ్ మున్సిపల్ రాజీవ్ కూడలి వద్ద మంగళవారం దీక్ష నిర్వహించారు. ఖేడ్ మండలాధ్యక్షులు తాహిర్ అలి అధ్యక్షతన జరిగిన నిరసనలో సురేష్ షెట్కర్ మాట్లాడుతూ... దేశంలో ప్రజలు ఒక విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. నాడు ఈస్ట్ ఇండియా కంపెనీ పేరుతో బ్రిటీషర్స్ సహజ వనరులను కొల్లగొట్టారని, నేడు బ్రిటిష్ జనతా పార్టీ ఆధ్వర్యంలో సూరత్ నుంచి అదానీ కంపెనీ బయలుదేరిందన్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, దేశ సహజ వనరులను బ్రిటీష్ జనతా పార్టీ అదానీకి కట్టబెడుతున్నదని ఆరోపించారు. అదానీ ముసుగులో బీజేపీ దేశాన్ని ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నదని రాహుల్ అప్పుడే చెప్పారన్నారు. హిండెన్ బర్గ్ నివేదికతో మోడీ, అదానీ బండారం బయటపడిందన్నారు. మోడీ, అమిత్ షాలు డొల్ల కంపెనీలతో అదానీ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టారన్నారు. దీనిపై ఈడీ విచారణ చేయాలని ఫిర్యాదు చేసేందుకు వెళితే రాహుల్‌ను అడ్డుకున్నారని గుర్తు చేశారు. పార్లమెంటులో అక్రమాలపై చర్చించాలని పట్టుబడితే రాహుల్ పై రాజకీయ కక్షతో అనర్హత వేటు వేశారని చెప్పారు. అనంతరం నగేష్ షెట్కర్ పిసిసి సభ్యులు శంకరయ్య స్వామి, పిసిసి సభ్యులు కే శ్రీనివాస్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జీతు షెట్కర్, రాష్ట్ర టీసీ సెల్ ప్రధాన కార్యదర్శి జనార్ధన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవ చారి,ఖేడ్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, ఖేడ్ నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్, మున్సిపల్ కౌన్సిలర్ వివేకానంద మహేందర్ సద్దాం, సిర్గాపూర్ మండల అధ్యక్షులు మనీష్ పటేల్ కంగ్టి మండల అధ్యక్షులు మల్లారెడ్డి,నాగలిగిద్ద మండల్ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్, మాజీ జెడ్పీటీసీ చందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ఎఫ్ కాలనీలో సీసీరోడ్డు ప్రారంభం



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్ రామచంద్రారెడ్డినగర్‌లో ఉన్న ఎంఆర్ఎఫ్ కాలనీలో సుమారు రూ.20 లక్షలు విలువ చేసే సీసీ రోడ్డు పనులను మంగళవారం స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్, ఆర్ఆర్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ గుప్త, జగన్నాథ్‌రెడ్డి, వాసుదేవ్‌తో కలిసి ప్రారంభించారు. కాలనీలో డ్రయినేజీ సమస్య పరిష్కరించాలని మహిళలు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో.. త్వరలోనే జలమండలి అధికారులతో పర్యటించి నూతన పైప్ లైన్ వేయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎంఆర్‌ఎఫ్ కాలనీ అధ్యక్షులు రమేష్ కార్పొరేటర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్యామ్, రాజేశ్వర్ రావు, జ్ఞానేశ్వరీ , కరుణాకర్, మాధవి, లక్ష్మి సుజత, ఝాన్సీ, షబానా, జ్యోతి, సుభాషిణి, రజిని,తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి పనులను పరిశీలించిన కార్పొరేటర్...

రామచంద్రాపురంలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా జరుగుతున్న పనులను కార్పొరేటర్ పుష్ప నగేష్ పరిశీలించారు. సీతారాముల కళ్యాణం మహొత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈ సందర్భంగా కార్పొరేటర్ తెలిపారు. వారితో ఆలయ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్,గోపాల కృష్ణ, మణయ్య, సీఎం మల్లేష్, శ్రీనివాస్, జగన్, చంద్రకళ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీకేజ్‌పై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ పై రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐ.బి వద్ద మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రాస్తారోకో చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నిరసనలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి మాట్లాడుతూ.. టీఎస్‌పీఎస్సీ లీకేజీ జరిగి పది రోజులు అవుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి నిరుద్యోగులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. సీటు విచారణ కాకుండా హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత న్యాయ విచారణ జరిపించాలని కోరారు. పేపర్ లీకేజీ వలన నష్టపోయిన నిరుద్యోగులందరికీ రాష్ట్ర ప్రభుత్వం నెలకి రూ.20,000 ఆర్థిక సాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. టిఎస్పిఎస్సిని పూర్తిగా ప్రక్షాళన చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలను పారదర్శకంగా నిర్వర్తించే వ్యవస్థను అమలు చేయాలని కోరారు. ఎవరైతే లీకేజ్‌కి పాల్పడ్డారో.. వారిలో ఎంత పెద్ద వ్యక్తి ఉన్నా కూడా కఠినంగా శిక్షించాలన్నారు. బిస్వాల్ కమిటీ చెప్పిన ఉద్యోగాలన్నింటికీ నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వం నిలబడాలని కోరారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్టు నిరుద్యోగ భృతిని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాం డ్ చేశారు. ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల అనుసరించే విధానాలు విడనాడి తగిన న్యాయం చేసేవరకు ఎస్ఎఫ్ఐ ఉద్యమస్తుందని హెచ్చరించారు. జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ నాయకులు రజినీకాంత్, సాక్షి, రవి, సతీష్ ఉన్నారు.

ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాహారం ముఖ్యం

- ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం
- అందోల్ ఎంపీపీ జోగు బాలయ్య

నవతెలంగాణ-జోగిపేట



ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాహారం తీసుకోవడం ముఖ్యమని అందోల్ ఎంపీపీ జోగు బాలయ్య అన్నారు. మంగళవారం జోగిపేట ఎంపీపీ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం, సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రసాయనిక ఎరువులను వాడకం తగ్గించి, సేంద్రియ ఎరువులను వాడాలని ఆయన సూచించారు. ప్రభుత్వం పాత పంటలను ప్రోత్సహిస్తుందని, ప్రజలు కూడా వీటిని ఉపయోగించుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. మండలంలోని 12 అంగన్వాడి కేంద్రాలకు టాయిలెట్ల నిర్మాణం కోసం మండల నిధులను కేటాయిస్తామని, ఎక్కడెక్కడ అవసరం ఉన్నాయో ఐసిడిఎస్ అధికారులు తమకు తెలుపాలని ఆయన సూచించారు. సిడిపిఓ రేణుక మాట్లాడుతూ మార్చు 20 నుంచి ఏప్రిల్ 3 వరకు పోషణ పక్షం వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలను తీసుకున్నట్లయితే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని ఆమె తెలిపారు. ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని, అంగన్వాడి కేంద్రాలను సద్వినియం చేసుకోవాలని ఆమె సూచించారు. అనంతరం పోషక పదార్థాల స్టాళ్లను ప్రజా ప్రతినిధులు, అధికారులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ రమేష్, ఎంపీడీవో సత్యనారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు జ్యోతి, ఉమా, సంగీత, అంగన్వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

అందోల్‌లో భూ సమస్యలకు సత్వర పరిష్కారం

- సర్వసభ్య సమావేశంలో ఉప తహసీల్దార్ మధుకర్ రెడ్డి
- ఉపతహసిల్దార్ పనితీరు బేష్ : ఎంపీపీ బాలయ్య
- పోషకాహారాన్ని నిర్వీర్యం చేయొద్దు : సీడీపీఓ రేణుక

నవతెలంగాణ-జోగిపేట



అందోల్ మండలంలో రైతులకు సంబంధించిన భూ సమస్యలపై సత్వర పరిష్కారం చేస్తున్నామని ఉప తహసీల్దార్ మధుకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం అందోల్ ఎంపీపీ జోగు బాలయ్య అధ్యక్షతన మండల సర్వసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను ఇక్కడికి వచ్చిన 5 నెలల కాలంలో 2500 రైతు భూ సమస్యలను పరిష్కరించామన్నారు. 653 కలెక్టర్ వద్ద, 150 తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు కూడా వచ్చాయని, త్వరలోనే పంపిణీ చేస్తామన్నారు. మండలంలో రైతుల సమస్యలు పరిష్కరించడంలో ఉప తహసిల్దార్ మధుకర్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని ఎంపీపీ బాలయ్య, సభ్యులు అభినందనలు తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుందని, త్వరలోనే సిఆర్పి పై శిక్షణ ఉంటుందని తలేల్మ పిహెచ్సి డాక్టర్ సత్యనారాయణ సూచించారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి ఉన్నతాధికారులకు రిపోర్టు చేశామని మండల వ్యవసాయ అధికారి విజయరత్న తెలిపారు. యాసంగిలో ఎకరాకు 23 క్వింటాళ్లు వస్తాయని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామని, దీని ప్రకారం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తారన్నారు. నాదలాపూర్ పశు వైద్య శాఖ ఆధ్వంర్యంలో 2వ విడతలో 1038 మంది గొర్రెల స్కీంకు దరఖాస్తులు చేస్తే కేవలం 94 మందికి వచ్చాయని పశువైద్యాధికారి సంధ్యారాణి తెలిపారు. మండలంలోని 7 గ్రామాల్లో గల వైకుంఠధామాలకు బోర్లు మంజూర య్యాయని, ఆ పనులు కొనసాగుతున్నాయని నీటిపారుదల శాఖ ఏఈ లక్ష్మీ పసాద్ తెలిపారు. ఆరోగ్య లక్ష్మి పథకంలో భాగంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు అనాసక్తి చూపిస్తు న్నారని, ప్రజా ప్రతినిధులు వారికి అవగాహన కల్పించాలని సిడిపిఓ రేణుక తెలిపారు. ప్రభుత్వం నుంచి ఉచితంగా వస్తున్న భోజనం, బాలామృతం ప్యాకెట్ల పట్ల లబ్ధిదారులు ఉపయోగించుకోవాలని సూచించారు. గ్రామాలలో బాలామృతం ప్యాకెట్లు లబ్ధిదారులు వారి ఇంట్లోనీ గేదెలకు పెడుతున్నారని కంసాన్పల్లి సర్పంచ్ యాదవ్‌గౌడ్ చెప్పగా, అలా చేయడం తప్పు అని.. అలా చేసినట్లు రుజువైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో ఉపాధి కూలీల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సత్యనారాయణ తెలిపారు. జిల్లాలో అందోల్ మండలం5 వ స్థానంలో ఉందని 1 వ స్థానానికి వచ్చేలా కూలీలను ప్రోత్సహించాలని ఆయన సూచించారు. గ్రామంలో చెరువు, తూముల పక్కన బాటలను, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని, ఈ విషయంలో రెవెన్యూ అధికారులు తమకు సహకరించాలని ఆయన సూచించారు. మండల పరిధిలోని సాయిబానిపేట గ్రామంలో ఒక గ్రూపు మహిళలు శ్రీనిధి డబ్బులు కట్టడం లేదని, దీంతో గ్రామానికి రుణాలు ఇవ్వడం లేదని ఎంపీపీ బాలయ్య ఐకెపి అధికారులను నిలదీశారు. మండల పరిధిలోని నేరేడుగుంట మీదుగా ఆర్టీసీ బస్సు మంతూరుకు ఉదయం, సాయంత్రం నడిపేవరని, ఇప్పుడు వయా డాకుర్ మీదుగా పోవడం వలన గ్రామ ప్రజలకు, విద్యార్థులకు ఎంతో ఇబ్బంది కలుగుతుందని మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కృష్ణ గౌడ్ ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో అందోల్ జడ్పిటిసి రమేష్, సర్పంచులు నరేందర్ రెడ్డి, పోచయ్య, లింగయ్య, సత్యనారాయణ, ఎంపీటీసీలు చిన్న జనార్ధన్, ప్రమీల, సుజాత, ఎంపీడీవో సూపరింటెంట్ అశోక్, ఏపీవో అర్చన, తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా ప్రచార యాత్ర



నవతెలంగాణ-నిజాంపేట

విశ్వహిందూ పరిషత్ సహస్ర హనుమాన్ చాలీసా పారాయణం రామాయంపేట పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగే హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిజాంపేట మండల వివేకానంద యూత్ వ్యవస్థాపకులు ప్రముఖ సంఘ సేవకులు తమ్మలి రమేష్, ప్రచార యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం జరుగుతున్న ఈ కార్యక్రమానికి రామాయంపేట, నిజాంపేట మండల ప్రజలు పాల్గొనాలని ముఖ్యంగా ఐదుగురు పీఠాధిపతులతో పాటు భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎల్.వి గంగాధర్ శాస్త్రి ప్రవచనాలు ఉంటాయని. హనుమాన్ చాలీసాను ప్రతిరోజు పటిస్తే ఆరోగ్యంతో పాటు మంచి శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందన్నారు. అదేవిధంగా 108 మంది పుణ్య దంపతులతో యజ్ఞ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి హిందూ బంధువులు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేర్వి రాలచంద్రశేఖర్, పంచాంగం రమణ, శివ ప్రసాద్, బాజా నాగరాజ్, పాల్గొన్నారు

వైభవంగా సీతారాముల పల్లకి సేవ



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా పెద్ద శంకరంపేటలో సీతారాముల పల్లకి సేవను వైభవంగా నిర్వహిస్తున్నారు. బుధవారం రాత్రి శ్రీ సరస్వతి శిశు మందిర్ దగ్గర ఎదురుకోలు కార్యక్రమం గురువారం రామాలయంలో సీతారామ కళ్యాణ మహెూత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై సీత రామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలను ఉంచి పట్టణ పురవీధుల గుండా పల్లకి సేవ నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. భక్తులు భజనలు కీర్తనలు పాడుతూ పల్లకి సేవలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షులు గుజరి కనకరాజు, సభ్యులు కందుకూరి రవీందర్, దాదిగారి గంగాధర్, సర్వేశ్, సంతోష్ కుమార్, అనిల్, అధిక సంఖ్యలో భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



నవ తెలంగాణ-మద్దూరు

మండలంలోని లద్నూర్ గ్రామంలో ఈనెల 30న జరిగే సీతారాముల కళ్యాణ మహెూత్స వానికి రావాలని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం లకు లద్నూర్ రామాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండలాధ్యక్షుడు వంగా భాస్కర్ రెడ్డి సర్పంచ్ జీడి కంటి సుదర్శన్ ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి ఉప సర్పంచ్ బెడద కుమారస్వామి కొమరవెల్లి దేవస్థానం డైరెక్టర్ కాసర్ల కనకరాజు తదితరులు పాల్గొన్నారు

రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న యువకులు



నవతెలంగాణ-మద్దూరు శ చేర్యాల మండలం కమలాయపల్లి గ్రామానికి చెందిన ఆరుట్ల శంకర్ కుమారుడు ఆరుట్ల మనోజ్ కు తెల్ల రక్త కణాలు పూర్తిగా పడిపోవడంతో వెంటనే అతనికి రక్తం ఎక్కించాలని డాక్టర్లు చెప్పడంతో వెంటనే స్పందించిన కమలాయపల్లి గ్రామ ఫోటోగ్రాఫర్ కొలుపుల పరుశరాములు అతని మిత్రులు ఎంటే బాపు రాజు, శనిగరం తిరుపతి, సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నారు

తహశీల్దార్‌ను కలసిన ఎస్.ఐ



నవతెలంగాణ-నంగునూరు

ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాజగోపాల్ పేట ఎస్.ఐ ఎల్. రాజు గౌడ్ మంగళవారం రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ దీలిప్ నాయక్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా ఎస్ఐ ఎల్. రాజు గౌడ్ మాట్లాడుతూ నంగునూరు మండలంలో ఫ్రెండ్లీపోలీసు అమలుపరుస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షణ చేస్తూ ఎవరైనా చట్టవ్యతిరేకమైన పనులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అందరు సహకారాన్ని అందించాలని కోరారు.

అంత్యక్రియలకు రూ.20 వేలు విరాళాలు

నవతెలంగాణ-బెజ్జంకి : మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన కూరెల్ల బాల పోచయ్య గత కొద్ది నేలలుగా ఆనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. మృతుని అంత్యక్రియలకు పలువురు గ్రామస్తులు తమకు తోచిన విధంగా మంగళవారం ఆర్థిక సహయమందజేశారు. గ్రామస్తులతో పాటు పలువురు మానవతదృక్పదంతో స్పందించి అంత్యక్రియలకు అందజేసిన విరాళాలు సుమారు రూ.20 వేలు సమకూరాయని, విరాళాలందజేసిన ప్రతి ఒక్కరికి స్థానికుడు పొన్నాల వీరేశం కృతజ్ఞతలు తెలిపారు.

నేడు గజ్వేల్- ప్రజ్ఞాపూర్‌లో బస్టాండ్ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన





నవతెలంగాణ -గజ్వేల్

ఎన్నో సంవత్సరాలు ఎదురు చూస్తున్న బస్టాండ్ల నిర్మాణానికి బుధవారం రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారు. గజ్వేల్ పట్టణంలో రూ 2.51 కోట్లతో గజ్వేల్‌లో బస్సుబే, ప్రజ్ఞాపూర్‌లో బస్టాండ్ నిర్మాణానికి రూ 3.81 కోట్లను రెండు నెలల క్రితం మంజూరు చేశారు. అధికారులు నిర్మాణం పనులకు టెండర్లు పూర్తి చేశారు. గజ్వేల్ పట్టణంలో 2016లో వెజ్ నాన్వెజ్ మార్కెట్ కోసం ఆరెకరాల స్థలాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆర్ అండ్ బి అతిథి గృహం స్థలం, సుమారు మూడు ఎకరాల్లో ఉన్న గజ్వేల్ బస్టాండ్ స్థలాన్ని తీసుకొని ప్రభుత్వం మార్కెట్ను నిర్మించింది. ప్రజ్ఞాపూర్‌లో బస్టాండ్ నిర్మించాలని రెండు దశాబ్దాలకుపైగా పోరాటం చేసి సాధించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్టాండ్ల సమస్యలపై నవ తెలంగాణ దినపత్రిక అనేక కథనాలను అందించింది. ఎట్టకేలకు బస్టాండ్ల నిర్మాణానికి ముహూర్తం కుదిరింది. కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు, మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాస శ్రీనివాస్, ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్ కృష్ణారెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్, కౌన్సిల్ సభ్యులు పాల్గొంటారు.

నెరవేరబోతున్న కల



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణాల ప్రజల కల నెరవేరబోతుందని మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో తన చాంబర్లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో బస్సుబే, ప్రజ్ఞాపూర్‌లో బస్టాండ్ నిర్మాణానికి సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు రూ. 6 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. బుధవారం రెండు బస్టాండ్లకు మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధిలో ఉన్న పార్టీ కార్యకర్తలు తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఆర్టీసీ బస్ బే నిర్మాణానికి నేడు భూమిపూజ

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ప్రజ్ఞాపూర్‌లో బస్టాండ్ నిర్మాణానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు బుధవారం శంకుస్థాపన చేస్తున్నారు. ఇందుకు ప్రజ్ఞాపూర్ వాసులు, నాయకులు, కార్యకర్తలు వర్షం వ్యక్తం చేశారు. ప్రజ్ఞాపూర్‌లో ఎన్నో ఏళ్లుగా బస్టాండ్ నిర్మాణం కావాలని ధర్నాలు రాస్తారోకోలు చేశారు. బస్టాండ్ నిర్మాణానికి ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందని స్థానిక కౌన్సిలర్లు బి ఆర్ ఎస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి హరీష్ రావు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డేసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, 20 వార్డుల కౌన్సిలర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలందరూ పెద్ద ఎత్తున హాజరు కావలని కోరారు.

రాహుల్ గాంధీపై వేటు సిగ్గుచేటు



నవతెలంగాణ- గజ్వేల్

రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వం రద్దును నిరసిస్తూ మంగళవారం గజ్వేల్‌లో రాష్ట్ర కాంగ్రెస్ డెలిగేట్ సభ్యులు మాదాటి జస్వంత్ రెడ్డి చేపట్టిన ఒకరోజు సత్యాగ్రహ దీక్ష విజయవంతమైంది. ఇందిరాపార్క్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి గజ్వేల్ నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు కదిలి వచ్చారు. ఉదయం ఆయన ఇంటి నుండి కార్యకర్తలతో తరలివచ్చి ఇందిరాపార్క్ వద్ద సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. గజ్వేల్ పట్టణ ప్రముఖులు చాలామంది జస్వంత్ రెడ్డికి సంఘీభావంగా పూలమాలవేసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన జస్వంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ నియంతగా మారి ప్రతిపక్షాల గొంతులను నొక్కాలని పనిగట్టుకొని చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మతం కులం పేరుతో రాజకీయాలు చేస్తూ అత్యున్నతమైన పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయడం సిగ్గుచేటు అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని ఆయన మండిపడ్డారు. దేశ ప్రజల కోసం ప్రాణ త్యాగాలు చేసిన ఘనత రాహుల్ గాంధీ కుటుంబానికి ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రధానమంత్రి మోడీ చరిత్ర వెనుక ఏముందో అంబానీ ఆదాని తప్ప ఎవరూ లేరని ఆయన అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో బిజెపి పార్టీని నామరూపాలు లేకుండా చేస్తామన్నారు. ప్రధాన మంత్రి చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరు ఎండ కట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతిపక్ష పార్టీలను కలిసి మోడీని ఇంటికి పంపాలని ఆయన కోరారు. కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు సీతారాం రెడ్డి, సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు విజయకుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గం ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఇన్చార్జి వీరబోయిన గోవర్ధన్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్గర్, నాయకులు కొప్పు రవి, నాగరాజు, భాను, ముత్యాలు, శ్రీనివాస్, అమృత రెడ్డి, లచ్చిరెడ్డి, నరసింహారెడ్డి, దేవేందర్, ప్రకాష్, కృష్ణారెడ్డి, బండ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సేవలు ప్రశంసనీయం



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ఉన్న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి కేంద్రాల్లో తల్లి పిల్లల అందిస్తున్న వైద్య సేవలు ప్రశంసనీయమని బిఎఫ్ హెచ్ ఐ ఢిల్లీ డాక్టర్ వినోద ఉనమ్ అన్నారు. మంగళవారం గజ్వేల్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో చిల్డ్రన్ వార్డ్స్ ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలను ప్రోత్సహించే పద్ధతి చాలా బాగుందని ఆమె అన్నారు. పుట్టిన బిడ్డకు గంటలోపే తల్లి పాలు పట్టించడం వల్ల ఉపయోగాలు విధానాలను అమలు తీరుపై ఆమె అభినందించారు. కాలాజిస్ట్, లాక్టేషన్ విషయాలపై స్థానిక వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి ఆసుపత్రిలో ఐఎంఎస్ చట్టం ఉన్నప్పుడే పుట్టిన బిడ్డకు పాలు పట్టించే విధానం పనితీరు బాలాంత తల్లులకు వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలు బాగున్నాయన్నారు. బిఎఫ్ హెచ్ ఐ నివేదికను సమర్పించిన నాలుగు వారాల్లో ఫలితాలు వస్తాయన్నారు. ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ సాయికిరణ్, ఆర్ ఎం ఓ డాక్టర్ రాము, గైనలిస్ట్ డాక్టర్ మంజుల, డాక్టర్ శాంతన్ రెడ్డి, డాక్టర్ జ్యోతి, ఆసుపత్రి మహిళా ప్రధాన వైద్యులు శాంత కుమారి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-కల్హేర్

మండలాలలోని దేవుని పల్లి, జములానాయక్ తండా తో పాటు పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కుల ను ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తన స్వగ్రామమైన ఖానాపూర్ కెలో గల ఆయన నివాస గహంలో మంగళవారం అందజేశారు. అనంతరం దేవునిపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి నారాయణ ఇటీవలే ప్రమాదవశాత్తు విద్యు ద్ఘాతంతో మరణించగా.. నారాయణ కుటుం బానికి విద్యుత్ శాఖ ద్వారా రూ. 5 లక్షలు మంజూరు చేయించి బాధిత కుటుంబ సభ్యులకు సదరు చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకున్న నిరుపేద కుటుంబాలకు వైద్య ఖర్చులు భారం కావొద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. అర్హులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర రైతు బంధు కమిటీ డైరెక్టర్ మారుతి, ఆత్మ కమిటీ చైర్మెన్ రమావత్ రాంసింగ్, ఏఎంసి వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి, శంకరంపేట్ ఎంపీపీ జంగం శ్రీనివాస్, ఖేడ్ మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ రుబీనా నజీబ్, కల్హేర్ మండల రైతుబంధు అధ్యక్షుడు దుర్గా రెడ్డి, కల్హేర్ మండల వైస్ఎంపీపీ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో మంగళవారం 23 డ్వాక్రా సంఘాలకు రూ.4.94 లక్షల వడ్డీ లేని రుణ పత్రాలను గ్రామ సర్పంచ్ ఎలా లతా కృష్ణ, సీసీ శ్రీనివాస్ గౌడ్ మహిళలకు అందించారు. అనంతరం మహిళా సంఘాల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగిటి రాజు, సీఏ పరశు రాములు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీధర్ రెడ్డి, మహిళా సంఘాల లీడర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ముగ్గురు గైర్హాజరు

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదకొండో రోజు జరిగిన ఇంటర్ పరీక్షలకు ముగ్గురు గైర్హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ బి.కిషన్ తెలిపారు.ప్రథమ సంవత్సర విద్యార్థులు 142 మందికి గాను 139 మంది హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాన్ని ప్రతి రోజూ ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ పరిశీలిస్తున్నారన్నారు. ఈనెల 15న ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఇప్పటివరకు పదకొండు పరీక్షలు పూర్తయినాయని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షకు గంట ముందే సెంటర్‌కు చేరుకోవాలన్నారు.